
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
20
గురువారం ○ 3-8-2017





మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో

సేవలు ప్రారంభించండి

- కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

-సుభాష్‌నగర్ 6లో


కట్టలు తెగిన కన్నీళ్లు





7లో
-కరీంనగర్ క్రైం

- నేరెళ్ల ఘటన బాధితులు 8 మంది విడుదల
- కరీంనగర్ జైలు వద్ద కుటుంబ సభ్యుల ఉద్వేగం
- 28 రోజుల తర్వాత కూడా మానని గాయాలు
- నెల రోజులు ఊరును విడిచి ఎలా బతికేది.. కుటుంబ సభ్యులు




రోదిస్తున్న బాధితులు

మేం ప్రాణాలతో ఉంటామని అనుకోలేదు.. మా వాళ్లను మళ్లీ చూస్తామని అనుకోలేదు అంటూ నేరెళ్ల లారీల దహనం కేసులో నిందితులు కన్నీరుమున్నీరయ్యారు.. వీరికి మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు కాగా బుధవారం రాత్రి జైలు నుంచి విడుదలయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అన్నారు.. తమకు లారీల దహనంతో సంబంధం లేదని తెలిపారు.. అందరం కూలీనాలీ చేసుకుని బతికేవాళ్లమేనని.., నెల రోజులపాటు వేములవాడలో ఎలా బతుకుతామని ఆవేదన వ్యక్తం చేశారు.. నేరెళ్ల బాధితులు విడుదలవుతున్న విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ తదితరులు జైలు వద్దకు చేరుకొని వారిని ఓదార్చారు.

శ్రీరాంసాగర్‌కు మహర్దశ

- ఎల్లంపల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు
- ఏడాది పాటు నీటిలో కళకళలాడనున్న కాకతీయ కాలువ
- ఆధునికీకరణతోపాటు ఎత్తిపోతల కోసం రూ.1090 కోట్లు
- ఉమ్మడి జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు
- 10న పోచంపాడ్‌లో శంకుస్థాపన చేయనున్న సీఎం కేసీఆర్

8లో





రాజేశ్వర్‌రావు పేటలో పంపుహౌస్ నిర్మాణం కోసం చేరుకున్న టిప్పర్లు

స్వచ్ఛత వైపు అడుగులు

- చురుగ్గా సాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలు
- 80 శాతం పూర్తి
- యూజీడీకి రూ. 25 కోట్ల మంజూరుకు ప్రతిపాదనలు

6లో
-కరీంనగర్ టౌన్

తల్లిని చంపిన తనయుడు

-కరీంనగర్ క్రైం 6లో



మార్క్‌ఫెడ్‌లో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, పోలీసులు (ఫైల్)

ఖాకీవనంలో హరిత స్ఫూర్తి

- కమిషనరేట్‌లో లక్ష మొక్కల లక్ష్యం, 60 వేలు పూర్తి
- కరీంనగర్ సిటీలో 25 వేల మొక్కలకు 20 వేలు...
- మార్క్‌ఫెడ్‌లో 'డ్రిప్'తో మొక్కల సంరక్షణ

-కరీంనగర్ క్రైం మధ్య పేజీల్లో..

దళారులకు చెరువులను లీజుకు ఇస్తే

సొసైటీలను రద్దు చేస్తాం

● జిల్లా మత్స్య అధికారి మల్లేశం



ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి:జిల్లాలో ఉన్న చెరువులు, కుంటల్లో చేపలు పెంచుకునే జీవనోపాధి పొందేందుకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ప్రభుత్వంలీజుకు ఇస్తున్నదని వాటిని మధ్య దళారులకు ఇస్తే సొసైటీల లీజులనురద్దు చేస్తామని జిల్లా మత్స్య అధికారి మల్లేశం అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఎన్ని చెరువులు, ఎన్ని సొసైటీలు ఉన్నాయి?

అధికారి:జిల్లాలో 123 పెద్ద చెరువులు శాఖ పరిధిలో, 438 చెరువులు, కుంటలు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్నాయి. 123 పెద్ద చెరువుల్లో చేపలు పెంచుకునేందుకుగాను సొసైటీలకు ప్రతియేటా లీజుకు ఇస్తాము.జిల్లాలో 124 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. ఈసంఘాల్లో 6,726 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఈయేడాది ఎన్ని చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నారు?

అధికారి: ఈసంవత్సరం జిల్లాలో ఉన్న 123 చెరువులతోపాటు పీఆర్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల్లో ఉచితంగా చేపపిల్లల ను పోయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 68 లక్షల 60వేలచేప పిల్లలకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాము. గత ఏడాది 24 లక్షల 72 వేల చేప పిల్లలను శాఖ పరిధిలో ని చెరువులో పోయగా,ఇప్పటివరకు 13 వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది.ఇది మత్స్యకారులకు ఎంతోమేలు చేస్తున్నది.

ఆంధ్రజ్యోతి: చెరువులను మధ్య దళారులకు లీజుకు ఇస్తున్నారు కదా?

అధికారి: చెరువులను మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు మధ్య దళారులకు లీజుకు ఇచ్చినట్లుగా తమ దృష్టికి రాలేదని ఎవరూ కూడా ఫిర్యాదులు చేయలేదు. ఎవరైనా చెరువులను లీజుకు ఇచ్చినట్లయితే ఆ సొసైటీల లీజులను రద్దు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎన్‌సీడీసీ ద్వారా జిల్లాకు ఎన్ని కోట్లు వస్తాయి..?

అధికారి: జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచిమత్స్యకారులకు మరింత ఉత్పాదనలు కల్పించేందుకు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లాకు ఎన్‌సీడీసీ ద్వారా 29 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది.ఈనిధులను రెండేళ్లలో వెచ్చించాల్సి ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: ఎల్లంపల్లి ప్రాజెక్టులో కేజీ కల్చర్ చేపడుతున్నారా?

అధికారి: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో చేపలు పట్టుకొని ఉపాధి పొందేందుకు 500 మందికి లైసెన్సులు జారీ చేశాం. వేమునూరు, పొట్యాల వద్ద కేజీకల్చర్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఐస్‌ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజీ, మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నారా?

అధికారి: కోల్డ్‌స్టోరేజీ, ఐస్‌ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. పెద్దపల్లి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, రామగుండంలో చేపల మార్కెట్ల కోసం ప్రతిపాదనలు పంపగా రామగుండంలో ఏర్పాటుకు 10 లక్షలు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారా?

అధికారి: సొసైటీల్లో సభ్యులుగా చేరిన వారికి బీమా సౌకర్యం వర్తిస్తుంది. దీనికి సభ్యులు తమతోపాటు వారసుల ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులను అందజేస్తే ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తాం. ప్రమాదవశాత్తు మృతిచెందే వారికి 3 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించేవారు. ఇప్పుడు దానిని 6 లక్షలకు పెంచారు.

నవతరం రాఖీలు..



● బాహుబలి, క్రికెట్, మిక్కీమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో లభ్యం
● అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్
● మార్కెట్లో జోరుగా వ్యాపారం




ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచేది రక్షా బంధన్. శ్రావణమాసంలో ప్రత్యేకంగా ప్రేమానుబంధాన్ని చాటే పండుగ రాఖీ. సోదరుడికి తన చెల్లెల్లు, అక్కలు కట్టే కంకణంతో ఎంతో రక్షణ కలుగుతుందని విశ్వసిస్తారు. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టు రాఖీలు మార్కెట్లో ప్రస్తుతం పోటెత్తుతున్నాయి. జనాలు కూడా వాటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. క్రీస్తుపూర్వం 326లో గ్రీకు సామ్రాజ్యాధినేత, మహావీరుడైన అలెగ్జాండర్ నుంచి మొదలుకొని 16వ శతాబ్దానికి చెందిన మొ ఘల్ చక్రవర్తి హుమాయున్ వరకు ఈరక్ష దీక్షకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చినట్లు చరిత్రలో ఉంది. అనేకపురాణ గాథలు కూడా రాఖీ పండుగ ప్రత్యేకతను చాటాయి.కౌరవుల చేత జూదంలో ఓడిన పాండవులు ద్రౌపదిని సైతం కోల్పోతారు. దుర్యోధనుడు ద్రౌపదిని నిండు సభకు రప్పించి వస్త్రాపహరణకు పాల్పడుతాడు. ఆ సమయంలో కృష్ణుడు ఆమెను కాపాడుతాడు. ద్రౌపది ఒకసారి కృష్ణుడికి రాఖీ కట్టినందుకే ఆబంధం అలా ముడిపడిందని చెప్పుకుంటారు.









పలు డిజైన్ల రాఖీలు

మొదలైన అమ్మకాలు....

అన్నాతమ్ముళ్ల క్షేమాన్ని కోరుతూ అక్కచెల్లెళ్లు ఘనంగా రాఖీ పండుగను జరుపుకుంటారు. రాఖీల కొనుగోళ్ల సందడి జిల్లాలో నెలకొంది. జిల్లావ్యాప్తంగా రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు కూడా వెలిశాయి. పశ్చిమ బెంగల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకవచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రత్యేక స్టాల్స్‌తో పాటు చిరు వ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడల్లో సైతం అమ్మకాలు సాగిస్తున్నారు. ఈసారి రాఖీలు అనేక డిజైన్లలో దర్శన మిస్తున్నాయి.రుద్రక్ష, స్టోన్ రాఖీలుప్రత్యేకంగా నిలుస్తు న్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పంజ్‌తో తయారు చేసిన రాఖీలుమార్కెట్లోకి వచ్చాయి. అన్నకు రాఖీ, వదినకు రింగు ప్యాకెట్ రాఖీలు కూడావచ్చాయి. గ్రీటింగ్‌తోపాటు, రాఖీల అమ్మకాలు కూడా ఊపందుకున్నాయి. పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు కట్టుకునేవారు. ఈసారి కూడా మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్లో రూ.50ల నుంచిరూ.100 విలువ చేసే పెద్ద రాఖీల అమ్మకాలు జరుగుతున్నాయి. చిన్నపిల్లలను ఆకర్షించే విధంగా 10రూపాయల నుంచి 30రూపాయల వరకు క్రికెట్, మిక్కీమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో కూడా రాఖీలు వచ్చాయి. స్టోన్ రాఖీలు, లైటింగ్ రాఖీలు రూ.25 నుంచి రూ.300 వరకు లభిస్తున్నాయి. 1గ్రాము బంగారంతో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి.ఉమ్మడి జిల్లాలో దాదాపు 5 కోట్ల రూపాయల వరకు రాఖీ వ్యాపారం జరుగుతోందని వ్యాపారులు తెలుపుతున్నారు. ఆగస్టు 7న రాఖీ పండుగ ఉన్నప్పటికీముందస్తుగానే కొనుగోళ్లు చేస్తున్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న సోదరులకు రాఖీ కట్టడానికి వెళ్లే వీలు లేకపోవడంతో కొరియర్, పోస్టులద్వారా పంపించడం కోసం కొనుగోళ్లు సాగిస్తున్నారు.



రాఖీలు కొనుగోళ్లు చేస్తున్న వినియోగదారు

పదేళ్లుగా వ్యాపారం చేస్తున్నాం...

● కలకుంట్ల కవిత, వేణు

సిరిసిల్లలో రాఖీల అమ్మకాలు పదేళ్లుగా జరుపుతున్నాం.ఇతర రాష్ట్రాల నుంచి ఆధునిక డిజైన్లతోఉన్న రాఖీలను తీసుకవచ్చి అమ్మకాలు జరిపిస్తాం.టెడ్డీబేర్ బొమ్మల రాఖీలు ప్రత్యేకంగా వచ్చాయి. పది రూపాయల నుంచి 500 వరకు రాఖీలు ఉన్నాయి.







ఫ్యాషన్ రాఖీలపై ఆసక్తి

● సాయిలత

ఫ్యాషన్‌గా ఉండే రాఖీలపై ఆసక్తి చూపుతున్నారు. సీజనల్ వ్యాపారమైనా బాగానే ఉంటుంది. సోదరభావం పెంపొందించే రాఖీల అమ్మకాలు ఇష్టపడి కొంటారు. రుద్రాక్షతో తయారు చేసిన రాఖీలతోపాటు స్టోన్ రాఖీలు, పిల్లలకు ఇష్టమైనవి. బహుబలి బొమ్మల రాఖీలు కొనుగోలు చేస్తున్నారు.



కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

పాన్ నంబర్ లేకున్నా రిటైర్‌మెంట్ ప్రయోజనాలు

● టీసీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి రవీందర్



ఉద్యోగి వాయిస్

సిరిసిల్ల టౌన్ : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పరిధిలో ఉన్న ఉద్యోగులకు పాన్ నెంబర్ లేకున్నా రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్‌ను పొందకుండా పదవీ విరమణ పొందిన, చనిపోయిన, రాజీనామా చేసిన వారి రిటైర్‌మెంట్ ప్రయోజనాలు ఉంటాయి. రిటైర్‌మెంట్ ప్రయోజనాలను విడుదల చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమితులైన ఉద్యోగులందరికీ సీపీఎస్‌ను అమలు చేస్తున్నారు. దీని ప్రకారం ఉద్యోగుల బేసిక్ వేతనం, డీఏ నుంచి 10 శాతం తీసుకొని దానికి రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను కలుపుతాయి.పాన్‌నెంబర్ పొందనివారు రిటైరైనా, మరణించినా రిటైర్‌మెంట్ ఆర్డర్ లేదా మరణ ధ్రువీకరణ పత్రం, సర్వీస్ బుక్ ప్రకారం నామిని వివరాలు, వారసత్వ ధ్రువీకరణ పతం, బ్యాంక్ ఖాతా వివరాలు, టీఎస్ ఫైనాన్షియల్ కోడ్‌ప్రకారం ఇండెమ్నిటి బాండ్ సమర్పించాలి. ఉద్యోగుల వాటాకు మ్యాచింగ్ గ్రాంట్‌ను కలిపి 8.5 శాతం వడ్డీతో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

జిల్లాలో మోస్తారు వర్షం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం దాక జిల్లాలో 11.3 మిల్లీ మీటర్ల వర్షం కురి సింది. అత్యధికంగా వీణవంక మండలంలో 30 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. శంకరపట్నం మండలంలో 27.4, సైదాపూర్‌లో 19.2, జమ్మికుంటలో 19, చిగురుమామిడిలో 14.8, తిమ్మాపూర్‌లో 12.4, హుజూరాబాద్‌లో 7.2, మానకొండూర్‌లో 3.2, కరీంనగర్‌లో 2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎవరు...?

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) కార్యదర్శి ఎవరనేది ఇంకా తేలలేదు. నెల రోజులుగా ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వ్యవహారంలో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవహారం అంతా గందరగోళంగా తయారైంది. గడిచిన నెల 30న ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా రాజ నర్సును డీఈవో నియమించారు. అనంతరం జిల్లా స్థాయి పీఈటీల సమావేశాన్ని నిర్వహించి ఈ విష యాన్ని ప్రకటించారు.ఈ నెల 25న రాజనర్సు పలు కారణాలను తెలుపుతూ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పద వికి రాజీనామాచేశారు. ఈ వ్యవహారంపై డీఈవో ఇంత వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

క్రీడా షెడ్యూల్ ప్రకటన

అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో అన్ని క్రీడాంశాల్లో జాతీయ స్థాయి పోటీలను నిర్వహించనున్నారు. ఈ క్రీడలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయిలో అండర్-14, 17 విభాగాలలో అన్ని క్రీడాంశాల్లో రాష్ట్ర స్థాయి పోటీలను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. ఈ షెడ్యూల్‌తో పోల్చితే జిల్లా స్థాయిలో అన్ని క్రీడలను ఆగస్టు నెలలో, సెప్టెంబర్ మొదటి వారంలో తప్పనిసరిగా పూర్తిచేయాల్సిఉంది. దీంతో జిల్లా ఎస్‌జీఎప్ కార్యదర్శిని వీలైనంత త్వరగా నియమించాల్సిన అవసరం ఉంది.

అవార్డుల కోసం 7లోగా దరఖాస్తుచేసుకోవాలి

కరీంనగర్ టౌన్: వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వికలాంగులు, వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులను కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జాతీయ అవార్డులతో న్యూఢిల్లీలో సత్కరించనున్నట్లు మహిళా, పిల్లల, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి ఎం శారద ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసక్తి, అర్హత గల వికలాంగులు, వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు ఈ నెల 7వ తేదీలోపు మహిళా, పిల్లల, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి


మృతి చెందిన అనిల్

చిగురుమామిడి: మండలంలోని రామంచ గ్రామ పంచాయ తీ పరిధిలోని నర్సింహులపల్లిలో గాజ అనిల్ (26) అనే యువ రైతు విద్యు దాఘాతంతో బుధవారం మృతి చెందాడు. అనిల్ గ్రామ శివారులో తనకున్న వ్యవసాయాన్ని చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కోళ్ల ఫారం పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

కోళ్ల ఫారం షెడ్డు ఏర్పాటుకు సీమెంట్ ఇటుకలను తయారు చేసేందుకు కరెంట్‌తో నడిచే సిమెంట్ ఇటుకల మిషన్ తెచ్చాడు. రెండు రోజులు క్రితం వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో బుధవారం ఇటుకలను తయారు చేస్తుండగా అనిల్ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అనిల్ కేకలువిన్న తండ్రిరాజయ్య వెంటనే వెళ్లి కరెంట్ వైర్లను తొలగించాడు. అప్పటికే కొనఊపిరిలో ఉన్న అనిల్ ను చిన్నముల కనూర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అనిల్‌కు ఆరునెలల క్రితమే వివాహం అయింది. కూతురు తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

పోలీసుల వేధింపులతో యువకుడి ఆత్మహత్యాయత్నం

జమ్మికుంట : జమ్మికుంట పట్టణ పరిధిలోని వంశీ అనే యువకుడు పోలీసుల వేధింపులు తట్టుకోలేక పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే బుధవా రం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అంబేద్కర్ కాలనీకి చెందిన అంబాల రవి, నిర్మల దంపతులకు కుమారుడు వంశీ. రవి ఓ హోటల్‌లో సప్లయ్ పని చేస్తుంటాడు. వంశీ ప్రస్తుతం శుభకార్యాలయాలకు డెకరేషన్ పని చేస్తుంటాడు. ఐదేళ్ల క్రితం పట్టణానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. విషయం యువతి తండ్రికి తెలియడంతో వంశీని మందలించాడు. అంతటితో ఆగకుండా కొంత మంది వ్యక్తులతో కలిసి దాడి చేశాడు. అప్పటి నుంచి వంశీ సదరు యువతికి దూరంగా ఉం టున్నాడు. పది రోజుల క్రితం యువతి తండ్రికి వంశీ కొండూర్ కాంప్లెక్స్‌లో తారసపడడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో యువతి తండ్రి వంశీపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి వం శీని నిత్యం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కొట్టేవారు. ఇలా నాలుగు రోజు లు కావడంతో వంశీని ఖమ్మంకు పంపించింది. కానీ పోలీసులు మళ్లీ పదేపదే వంశీ ఇంటికి వచ్చి వేధించడంతో ఆందోళనకు గురైన తల్లి వంశీని జమ్మికుంటకు పిలిపించి పోలీసులకు అప్పగించి తన కొడుకు ను కొట్టవద్దని వేడుకుంది. ఇంతలోనే వంశీ హెయిర్‌డై తాగినట్లు పో లీసుల నుంచి కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఇచ్చారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లారు. పోలీసుల వేధింపుల తోనే తన కొడుకు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని తల్లి నిర్మల ఆరోపించింది. అమాయకులను వేధించడం సరికాదని, తన కొడుక్కు ఏమైనా అయితే కుటుంబ మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని తెలిపింది. ఈ ఘటనపై పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డిని వివరణ కోరగా వంశీపై గత నెల 9న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రిమాండ్ చేసేందుకు స్టేషన్‌కు పిలిపించామని, మద్యం తాగినట్లు అనుమానం రావడంతో బయటికి పంపించామని, ఆ తర్వాత ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందని వివరణ ఇచ్చారు


చికిత్స పొందుతున్న వంశీ

5న పొన్నం ఆమరణ నిరాహార దీక్ష

- అన్ని వర్గాలు సంఘీభావం తెలపాలి
- కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కర్ర రాజశేఖర్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ టౌన్: కేసీఆర్ కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు వెంటనే కళాశాల మంజూరుకి ఎన్‌వోసీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 5న మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ ఆమరణ దీక్ష చేపట్టనున్నట్లు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశ ంలో మాట్లాడుతూ మూడేళ్ళ క్రితం సీఎం కరీంనగర్ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. వెంటనే కళాశాల మంజూరుకి ఎన్‌వోసీ ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారని, ఇటీవల జిల్లాకు వచ్చిన వైద్యఆరోగ్యశాఖ మంత్రికి కూడా వినతిపత్రం సమర్పించినా ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఇందిరాచౌక్‌లో ఆమరణ దీక్షకు అనుమతి కోరగా ఇప్పటికి అనుమతి ఇవ్వలేదని అన్నారు. పొన్నం ఆమరణ దీక్షకు విద్యార్థులు, మేధావులు, అన్నివర్గాల ప్రజలు సంఘీభావం తెలిపివిజయవంతం చేయాలని రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమరణదీక్ష వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈవిలేకరుల సమా వేశంలో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, కార్పొరేటర్ సిహెచ్.అజిత్‌రావు, నాయకులు ఒం టెల రత్నాకర్, చాడగొండ బుచ్చిరెడ్డి, దేశబోయిన వేదాద్రి, దిండిగాల మధు, తాటికొండ భాస్కర్, ఉయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల మంజూరు చేయండి: లోక్‌సత్తా

కరీంనగర్ టౌన్: స్వయంగా హామీ ఇచ్చి, ప్రభుత్వమే 20 ఎకరాలను 2013లోనే అలాట్ చేసి, అన్ని అర్హతలున్నా కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఎందుకు మంజూరు చేయడం లేదో, ఇవ్వకపోవడానికి గల అనర్హతలు ఏమిటో వివరించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాసింది. వైద్యం వ్యాపారమైన నేటి పరిస్థితుల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పేదలకు మేలు కలుగుతుం దని లోక్‌సత్తా అభిప్రాయ పడింది. ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఎన్‌వోసీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ 5 నుంచి చేపట్ట బోయే ఆమరణ దీక్షకు లోక్‌సత్తా మద్దతు ప్రకటించింది. గతంలో ఇద్దరు ముఖ్యమంత్రులు హామీ ఇచ్చిన నెరవేరకుండా, పక్కనే గల సిద్దిపేటలో ఇటీవలే ప్రకటించి 700 పైగా కోట్ల నిధుల్ని కేటాయిస్తే ప్రజలకు ప్రభుత్వ మాటలపై ఎలా విశ్వాసం ఉంటుందని లోక్‌సత్తా పేర్కొంది. శాతవాహన యూనివర్సిటకి సిబ్బందిని, నిధుల్ని కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడం భావ్యం కాదని విద్యారంగంలో అభివృద్ధికి అన్ని వర్గాలు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని లోక్‌సత్తా జిల్లా బాధ్యులు ఎన్ శ్రీనివాస్, ప్రకాశ్‌హోల్లా, చంద్రప్రభాకర్, నారాయణ, గంగాధర్, చందర్, ముజఫర్, లక్ష్మన్, మనోహర్ తదితరులు ఆ ప్రకటనలో కోరారు.

భార్గవ మృతికి సంతాపం

ప్రముఖ శాస్త్రవేత్త, సామాజిక ఉద్యమనేత, జన విజ్ఞాన వేదిక, లోక్‌సత్తాలకు సలహాదారులుగా ఉన్న పీఎం భార్గవ మృతికి లోక్‌సత్తా జిల్లా శాఖ ప్రగాఢ సంతాపం తెలిపింది.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పారమిత విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో గత నెల 23న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్‌లో స్థానిక పారమిత పాఠశాల విద్యార్థి ఎ క్రితిక్ (5వ) పాల్గొని ప్రతిభ చాటి పతకాలను సాధించాడు. ఈ పోటీల్లో క్రితిక్ కటా విభాగంలో బంగారు పతకాన్ని, స్పారింగ్ విభాగంలో రజత పతకాన్ని సాధించాడని పాఠశాల ప్రిన్సిపాల్ కె హన్మంతరావు తెలిపారు. ఈ సందర్భంగా అతనిని పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఈ ప్రసాదరావు, అధికారులు వినోద్‌రావు, అనూకర్‌రావు, రశ్మిత, ప్రశాంత్, తదితరులు అభినందించారు.

హరితహారంలో యువత పాత్ర అభినందనీయం

● డీఆర్వో ఆయేశా మస్రత్ ఖానమ్



మొక్కలు నాటుతున్న డీఆర్వో ఆయేశా మస్రత్ ఖానమ్

శాతవాహన యూనివర్సిటీ: హరితహారంలో యువత పాత్ర అభినందనీయమని జిల్లా రెవెన్యూ అధికారి ఆయేశ మస్రత్ ఖానమ్ అన్నారు. స్థానిక శ్రీ రాజరాజేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం నిర్వహించిన హరితహారంలో భాగంగా ఆమె పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల మొక్కలతో నిండి పచ్చగా ఉందని, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధికారులు చేస్తున్న పనులు అభినందనీయమన్నారు. ప్రదేశాలను దత్తత తీసుకొని మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి శ్రీనివాస్, పర్లపల్లి రాజు, పి ప్రేంచంద్, టి రాజయ్య, అధ్యాపకులు హరిజ్యోత్‌కౌర్, రవీందర్‌రావు, విద్యార్థులు భరద్వాజ్, మోహన్, ప్రవీణ్, మహేష్, ఆరవింద్, రాజు, అరుందతి, రవలి, సృజన, గీత, సునిత తదితరులు పాల్గొన్నారు.

'వందేమాతరం అందరూ పాడాల్సిందే..'

కరీంనగర్ కల్చరల్: జాతీయ గీతంతోపాటు వందేమాతరం అందరూ పాడాల్సిందేనని, అది పాడకపోతే తప్పేమిటి, నేరమేమిటి అని మాట్లాడిన కేంద్ర మంత్రి అభిప్రాయాన్ని తాను ఖండిస్తున్నానని ఆధ్యాత్మికవేత్త, విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకుడు తంగెడ నవనీతరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వందేమాతరానికి భారత స్వాతంత్ర్య సమరంలో ఒక గొప్ప చరిత్ర ఉందని ఎందరో సమరవీరులు వందేమాతరాన్ని ఎలుగెత్తి నినదించి ఆంగ్లేయులను పారద్రోలారని గుర్తు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు భారత జాతి విద్రోహులకు, ఉగ్రవాదులకు, విదేశీయులకు ఒక తప్పుడు సంకేతాన్ని పంపిస్తాయని తెలిపారు. వందేమాతరాన్ని పవిత్ర మంత్రంగా భావించాలని పేర్కొన్నారు.

ఎంపీ వినోద్‌కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎంపీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కరీంనగర్ టౌన్: నగరంలో సింథటిక్ ట్రాక్‌కు ఏడుకోట్ల రూపాయలను మంజూరు చేయించినందుకు తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు మాట్లాడుతూ నగరంలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ని 7 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఈ ట్రాక్ ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశారని కేంద్ర క్రీడల యువజన సర్వీసుల శాఖ మంత్రి విజయ్‌గోయెల్‌ను కలిసి సింథటిక్ ట్రాక్ గురించి వివరించి చెప్పగా కేంద్రమంత్రి సింథటిక్ ట్రాక్‌కు మంజూరు చేశారనిచెప్పారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా కరీంనగర్ కాబోతుందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంపీకి రుణపడి ఉంటారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ నాయకులు బండ వేణుయాదవ్, మణిదీప్, శివయాదవ్, ప్రశాంత్, సంతోష్, సంగు వేణు, కళ్యాణ్, ప్రదీప్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి తిరుగుతున్న వారిపై 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ'

● **60 మంది యువకులు, కుటుంబ సభ్యులకు పోలీసుల కౌన్సెలింగ్**

● **రాత్రివేళల్లో పనిలేకుండా సంచరిస్తే చర్యలు తప్పవు : సీఐ**



యువకులు, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ శ్రీనివాసరావు

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లో అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న వారిపై 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ' పేరిట కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం రాత్రి 12 గంటల నుంచి బుధవారం ఉదయం 3 గంటల వరకు జరిగిన ఈ ఆపరేషన్‌లో 60 మంది వాహనాలు స్వాధీనం చేసుకొని యువకులను విచారణ అనంతరం ఇళ్లకు పంపించారు. 60 మంది కుటుంబ సభ్యులను బుధవారం ఠాణాకు పిలిపించి సీఐ తుల శ్రీనివాసరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎలాంటి పని లేకుండా రాత్రివేళల్లో సంచరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు అర్ధరాత్రి అకారణంగా, అనుమానస్పదంగా తిరగరాదని ఈ విధంగా తిరుగుతూ పట్టుబడిన సమయంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. చాలా మంది యువకులు తమ తల్లిదండ్రులకు, మిత్రుల ఇండ్లకు చదువుకోవడం కోసం వెళ్తున్నామని, సినిమా చూడటానికి వెళ్తుతున్నామని చెప్పి బస్టాండ్, టీ స్టాల్స్ వద్ద అడ్డాలు వేస్తున్నట్లుగా గమనించామని సీఐ తెలిపారు. యువకులు తమ మిత్రులతో కలిసి మద్యం సేవించడం, దూమపానం చేయడం, మహిళలను వేధించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నట్లుగా గమనించి వారిలో పరివర్తన తీసుకురావడానికి 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ' కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి రూపకల్పన చేశారన్నారు. యువకులు వ్యసనాలకు బానిసలై రాత్రివేళల్లో సంచరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. బస్టాండ్, రైతుబజార్, కమాన్ ఏరియాలలో, తదితర ప్రాంతాల్లో సంచరించడం గమనించామన్నారు. బస్టాండ్ అనేది ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసినదే కాని అది ఉద్యానవనం, ఉల్లాస కేంద్రం కాదని గమనించాల్సిందిగా తెలిపారు. యువకులు రాత్రి వేళలో మద్యం మత్తులో వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని, తల్లిదండ్రులు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని కోరారు.

వైరాగ్యం ప్రభాకర్ చమక్కులు పుస్తకావిష్కరణ



మొక్కలు నాటుతున్న డీఆర్వో ఆయేశా మస్రత్ ఖానమ్

కరీంనగర్ కల్చరల్: జిల్లా కేంద్రంలోని వాగీశ్వరీ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో చామనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు, కవి వైరాగ్యం ప్రభాకర్ రచించిన చమక్కులు మినీ కవితల పుస్తకాన్ని మేయర్ రవీందర్‌సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ అలతి పదాల్లో అద్భుత భావాలను ఆవిష్కరించారని అన్నారు. భవిష్యత్‌లో వైరాగ్యం కలం నుంచి మరిన్ని రచనలు రావాలని ఆకాంక్షించారు. అంతకు ముందు డాక్టర్ అడువాల సుజాత పుస్తక సమీక్ష చేశారు. ఇతర అతిథులు సాహితీ వేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, జిల్లా సాహితీ సంస్థల సమాఖ్య అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి, సమైక్య సాహితీ, తెరసం కార్యదర్శులు కేఎస్ అనంతాచార్య, కొత్త అనిల్ కుమార్‌లు మాట్లాడారు. పలువురు రచయితలు, రచయిత్రులు వైరాగ్యం ప్రభాకర్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుర్రాల మాధవ్, కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

వివేకానంద, సాహితీలో షీటీమ్స్ అవగాహన కార్యక్రమం

కరీంనగర్ క్రైం: జిల్లా కేంద్రంలోని వివేకానంద, సాహితీ డిగ్రీ, పీజీ కళాశాల లో బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో షీటీమ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షీటీమ్స్ ఇన్‌చార్జి సీఐ బి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు శరీరక, మానసిక శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుంటే వారిపై జరిగే ఆకృత్యాల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు తెలంగాణ పోలీసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాక్ ఐ అప్లికేషన్‌ను తమ మొబైల్ ఫోన్‌లో డౌన్ లోడ్ చేసుకోవడం ద్వారా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భద్రంగా, సురక్షితంగా చేరుకోవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు కార్యక్రమంలో ఎసీఓ బి సంపత్‌కుమార్, ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారులు ఆర్ గోపికృష్ణ, డాక్టర్ ఎండి ఆలీఖాన్, ఎవో బి శ్రావణ్‌కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్యతతో ఉండి హక్కులు సాధించుకోవాలి



నినాదాలు చేస్తున్న ఎరుకల విద్యార్థులు

సుభాష్‌నగర్: ఎరుకల కులస్థులు ఐక్యతతో ఉండి హక్కులు సాధించుకోవాలని తెలంగాణ ఎరుకల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కోతిరాంపూర్‌లో గల ఎరుకల సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల కులస్థులకు 75 శాతం సబ్సిడీతో రుణాలందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్యాంక్‌తో నిమిత్తం లేకుండా రుణ సౌకర్యాలు కల్పించి నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. సమావేశంలో కుర్ర సమ్మయ్య, ఉండాది పోచమల్లు, వెంకటేశ్, కనుకయ్య, కొమురయ్య, పోచయ్య, రాములు, వెంకటేశ్, సమ్ములు, రాజశేఖర్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీజేసీజీటీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఐలయ్య

శాతవాహన యూనివర్సిటీ: ప్రభుత్వ జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా యశోద ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా అంటి రఘు వీరప్రసాద రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కోశాధికారి ఎస్ కరుణాకర్, ఉపాధ్యాక్షులు ఆర్ సతీష్, అసీన్ బేగం, ప్రచార కార్యదర్శి సిహెచ్ జగన్మోహన్, సంయుక్త కార్యదర్శులు కె దివ్యజ్యోతి, ఆర్ పురషోత్తరం, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ కనక రాజు, ఎం సంజీవ్, డి కల్పన, పి సమత, వి కిరణ్‌లు ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షుడిగా అతీఫ్

కరీంనగర్ అర్బన్: నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడి ఖాజా అతీఫ్ ఉద్దీన్‌ను నియమిస్తూ నగర అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు ఈ నియామకం చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి ఖాజా అతీఫ్ ఉద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ మంజూరుపై హర్షం

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటుపై యువజన సంఘాల సమితి పక్షాన జాతీయ యువజన అవార్డీ ఎ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అథ్లెటిక్ సంఘం, క్రీడా సంఘాలు ఎన్నో ఏళ్ల కల నేడు నెరవేరిందని, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌లో కరీంనగర్ క్రీడా మైదానం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు సాధించుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. పలు క్రీడా సంఘాలు ట్రాక్ గురించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం, వారు పట్టుదలతో 7 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జిల్లా యువ క్రీడాకారులకు ఒక వరమని తెలిపారు. ట్రాక్ మంజూరుపై ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
హుజూరాబాద్
4★
గురువారం 3 ఆగస్టు 2017
హుజూరాబాద్ । జమ్మికుంట । ఇల్లందకుంట । వీణవంక । సైదాపూర్

మూన్నాళ్లకే బీటలు వారిన బీటీ రోడ్

● పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు ● కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ చేస్తానన్న పీఆర్ డీఈ




రాజపల్లి-తోకలపల్లి రోడ్డు, ధ్వంసమైన బీటీ రోడ్డు

హుజూరాబాద్: గ్రామీణ ప్రాంతాల రోడ్లు బాగుండాలని రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ నిధులు తీసుకోచ్చి ఇస్తే కొంతమంది ఇంజనీరింగ్ అధికారుల అమ్యామ్యాలు మూలంగా వేసిన మున్నాళ్లకే రోడ్లు పగుళ్లు బారుతున్నాయి. ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం కొంత మంది రైతులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకుపోగానే కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేస్తామని చెబుతున్నారు. హుజూరాబాద్ మండలం రాజాపల్లె గ్రామం నుంచి తోకలపల్లె వరకు గతంలో రెండు కిలో మీటర్ల మేర మట్టి రోడ్డు ఉండేది. కొంత మంది గ్రామస్థులు బీటి రోడ్డు కావాలని మంత్రి ఈటల దృషికి తీసుకుపోయారు. వెంటనే ఆయన స్పందించి రూ.1.8కోట్లను మంజూరు చేశారు. ఈ పనులు పొందిన కాంట్రాక్టర్ మొదట కంకర రోడ్డు వేశారు. పనులు జరిగినప్పుడు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాల్సింది పోయి అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టానుసారంగా రోడ్లు వేశారు. దీంతో వేసిన కొన్నాళ్లకే బీటి మొత్తం ధ్వంసమైంది. ఈ రోడ్డుపై ఎక్కడబడితే అక్కడే ధ్వంసమైనట్లు కనిపించడం విశేషం. రెండు నెల రోజుల క్రితమే మంత్రి ఈటల రాజేందర్ ఈ రోడ్డుపై ప్రారంభోత్సవం చేశారు. చిన్నపాటి వర్షాలకే రోడ్డు మొత్తం దెబ్బతింది. బీటి కూడా నిబంధనల ప్రకారంగా పోయకుండా పైపైనే పూతలు పూసినట్లు రోడ్డు వేశారు. దీంతో రోడ్డు మొత్తం పూర్తిగా దెబ్బతింది. దీనిపై పంచాయతీరాజ్ డీఈ ఎ సాంబయ్యని వివరణ కోరగా బీటి దెబ్బతిన్నది వాస్తవమేనన్నారు. దీనిపై కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.

● రోడ్డును నాణ్యత లేకుండా పోశారు

శీలం సాంబయ్య, గ్రామస్థుడు, రాజపల్లె



రాజపల్లె-తోకలపల్లె వరకు బీటి రోడ్డు మొత్తం నాణ్యత లేకుండా పోశారు. కాంట్రాక్టర్ పని చేసినప్పుడు ఇంజనీరింగ్ అధికారులు ఏ రోజూ కనబడలేదు. దీంతో ఇష్టానుసారంగా రోడ్డును వేయడంతో దెబ్బతింది. మళ్లీ దీనిపై నాణ్యతగా బీటి వేయాలి.

● రోడ్డు ధ్వంసమైంది

బడేమియా, గ్రామస్థుడు, రాజపల్లె



మా గ్రామం నుంచి తోకలపల్లెకు బీటి రోడ్డు వేస్తే పూర్తిగా ధ్వంసమైంది. రెండు కిలో మీటర్ల మేర రోడ్డు మొత్తం దెబ్బతింది. ఈ రోడ్డు వేసినప్పుడు ఏఈ కనబడలేదు. ఈ రోడ్డు నాణ్యతగా లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయం వృథా అయింది.

'తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరం'

సైదాపూర్: పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం వలనే ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. బుధవారం శివరాములపల్లి, సర్వాయిపేట, వెన్నెంపెల్లి గ్రామాలలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు తల్లి పాల వారోత్సవాల విశిష్టత గురించి బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బత్తుల సరోజన, బిల్ల రాజిరెడ్డి, ఎంపీటీసీలు ఠాకూర్ జగురాణిబాయి, బైరి రాజు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

సైదాపూర్: కరీంనగర్‌లో మెడికల్ కాలేజీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో చేపట్టే నిరవధిక దీక్ష పోస్టర్‌ను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఆగస్టు 5న ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు ఆ హామిని అమలు చేయలేదన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లోని ఇందిరాచౌక్ వద్ద చేపడుతున్న నిరవధిక దీక్షకు మద్దతుగా అధిక సంఖ్యలో మేధావులు, విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి మునిగంటి సంతోష్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిట్టల రాకేశ్, ఉపాధ్యక్షుడు నాగరాజ్, యూత్ నాయకులు అమ్మ రమేష్, రాహుల్, సురేశ్, నర్సయ్య, దాసరి సమ్మయ్య, సదానందం, శ్రీనివాస్, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి'



ఆధార్ సవరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో

హుజూరాబాద్ టౌన్: ప్రజలు పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని హుజూరాబాద్ ఆర్డీవో బోయపాటి చెన్నయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పోస్టాఫీసులో ఆధార్ సవరణ కేంద్రాన్ని ఆయన నగరపంచాయతీ కమిషనర్ వెల్దండి సమ్మయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్‌కార్డులో పేరు, అడ్రస్, పుట్టిన తేదీ, ఫోన్ నంబరు, తదితర మార్పులు చేసుకో దలిస్తే తగిన ఆధారాలతో పోస్టాఫీసుకు వచ్చి మార్పులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపతపాలా సూపరింటెండెంట్ పి వరప్రసాద్, డిప్యూటీ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్, పోస్టు మాస్టర్ సత్యసదానందం తదితరులు పాల్గొన్నారు.

'నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య'



సభ్యత్వ నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

జమ్మికుంట రూరల్: నిరుపేద విద్యార్థులకు టీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాల ద్వారా కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తుందని టీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి ఎండీ ఫరీద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల హవా

హుజూరాబాద్ టౌన్: శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ ఫలితాలలో హుజూరాబాద్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ముంజ అంజలి ఎంపీసీఎస్‌లో 9.8, కొలుపుల అనూష 9.7, బుర్ర లాలస 9.7, బీజడ్సీలో తోళ్ల వినీష 9.7, దుద్దుల రుచిత 9.6జీపీఏ, శాతవాహన డిగ్రీ కళాశాల విద్యార్థులు జి శ్రీలత, పి శిరీషలు ఎంపీసీఎస్‌లో 10/10, బీజడ్సీలో పి కృష్ణవేణి 9.36, కె అనూష 9.32, ఏ మమత 9.32, బీకాంలో శ్రీవిద్య 9.3జీపీఏ, మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు పరకాల అంజలి ఎంపీసీఎస్‌లో 9.46, బీజడ్సీలో కొర్ర కావేరి 9.36, బీకాంలో చల్లూరి భరత్ 9.2జీపీఏ సాధించారు.

'విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దాం'

హుజూరాబాద్: విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు రేగుంట శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రతిభ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దొరల పాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం విద్యార్థులను వాడుకొని తెలంగాణ ఏర్పడ్డక విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, లేని యెడల ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తోకల మహేష్, బత్తుల అనిల్‌కుమార్, బండారి భరత్, నిమ్మల రంజిత్, బెల్లి మధు, పొన్నం, అజయ్, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాయ లేడీ ఘరానా మోసం

హుజూరాబాద్: ఓ మాయ లేడీ ఘరానా మోసం చేసిన సంఘటన హుజూరాబాద్ పట్టణంలో బుధవారం జరిగింది. బాధితులు నాగుల సదాశివ్-కీర్తన దంపతుల తెలిపిన ప్రకారం.. నాగుల సదాశివ్-కీర్తనలు పట్టణంలోని సాయిగార్డెన్‌లో పెళ్లికి మధ్యాహ్నం 12.30 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయారు. కొంత సేపటి తర్వాత ఓ మహిళా నేను మీ అమ్మ చిన్నమ్మ బిడ్డనంటూ సదాశివ్ ఇంటికి వెళ్లి ఆయన కూతురు సాహితిప్రియను మీ అమ్మ బంగారు బుట్టలు, చీర ఇవ్వమందని చెప్పింది. దీంతో ఆమె బంగారు బుట్టలను, చీర ఇచ్చి ఈ విషయం తన పక్కింటి వాళ్లకు చెప్పి వస్తానని బయటకు వెళ్లింది. అదే సమయంలో ఆ మహిళా బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు నగలు, 15 తులాల వెండి నగలను అపహరించి ఆ బాలిక వచ్చేంత వరకు ఉంది. ఇద్దరు కలిసి డీసీఎంఎస్ కాంప్లెక్స్ వరకు రాగా సాహితీప్రియ ఈ విషయాన్ని తన బంధువులకు చెబుతానని చెప్పి ఓ షాపులోకి వెళ్లగా ఇదే అదునుగా ఆ మహిళా అక్కడి నుంచి జారుకుంది. ఇంతలో తల్లిదండ్రులు ఇంటికి రాగా విషయం తెలిసి లబోదిబోమని స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థులు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

● ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ చంద్రశేఖర్



ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు, విద్యార్థులు

హుజూరాబాద్ టౌన్: విద్యార్థులు మద్యం మత్తు బారిన పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం డ్రగ్స్, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులచే పట్టణంలోని సూపర్‌బజార్ మీదుగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం ఆ కళాశాల ప్రిన్సిపాల్ రాముల కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. యువత గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. దీంతో దళారులు గ్రామీణ ప్రాంతాల వారిచే డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారన్నారు. మత్తు మందును సరఫరా చేస్తూ దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మత్తుమందుల బారిన పడిన వారి, సరఫరా చేసిన వారి వివరాలను తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. విద్యార్థులు కచ్చితమైన లక్ష్యం కోసం శ్రమిస్తే ఏ మత్తు మందులు దగ్గరకు రావన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ టి తాతాజీ, సీఐ దుర్గాభవానీ, ఎస్ఐలు రవీందర్‌రెడ్డి, విజేందర్, కానిస్టేబుళ్లు మున్వర్, భాస్కర్, శివరాజ్, రాజమల్లారెడ్డి, రఘురాం, సలీం, సుమలత, కళాశాల కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీధి విక్రయదారులు గుర్తింపు కార్డు తీసుకోవాలి

● హుజూరాబాద్ నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్

హుజూరాబాద్ టౌన్: వీధి విక్రయదారులు గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకోవాలని నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం నగరపంచాయతీ కార్యాలయంలో స్ట్రీట్ వెండర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విక్రయదారులు వ్యక్తిగత ఖాతా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే స్ట్రీట్ వెండర్స్ గ్రూపులో సభ్యత్వం ఉండాలన్నారు. వెండింగ్స్ జోన్స్ ఏర్పాటు చేశారని, పూలు, పండ్లు అమ్మకందారులు పాపారావు బొంద సమీపంలో, కూరగాయల అమ్మకందారులు మార్కెట్ ఏరియా, మసీద్ ఏరియాలలో, చేపల అమ్మకందారులు జగన్నాథంనాయుడు ఇంటి ముందు ప్రాంతాలలో విక్రయాలు జరుపాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెల్దండి సమ్మయ్య, న్యాయవాది లక్ష్మణమూర్తి, ఎస్ఐ చీనానాయక్, జిల్లా లీడ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వీవీ ఫణిరాంకుమార్, ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ బి ప్రవీణ్ కుమార్, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీవాణి, ఏడీఎంసీ మానస, రమాదేవి, స్వరూప, వీధి విక్రయదారుల సభ్యులు గోస్కుల వెంకన్న, ముద్రవేని వేణుగోపాల్, మేడవేని కుమారస్వామి, రాధమ్మ, నీలమ్మ, సమ్మయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

'జీపీఎఫ్ స్లిప్స్ ఆన్‌లైన్‌లో పొందుపరచాలి'

కరీంనగర్ టౌన్: జీపీఎఫ్ సాధారణ ఖాతాలకు చెందిన 2016-17 సంవత్సరపు స్లిప్స్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లెపాటి వేణు గోపాల్‌రావు, చొల్లేటి శ్రీనివాస్‌లు కోరారు. బుధవారం వారు జడ్పీ సీఈవో పద్మజారాణిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది జీపీఎఫ్ స్లిప్స్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పాతూరి రాజిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఎందుకు దీక్ష చేయలేదు

● మాజీ ఎంపీ 'పొన్నం'కు మేయర్ రవీందర్‌సింగ్ ప్రశ్న

కరీంనగర్ టౌన్: ఆదిలాబాద్‌లో రిమ్స్ మెడికల్ కళాశాల మంజూరు చేసిన సమయంలోనే కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటును అప్పటి ముఖ్యమంత్రి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తిరస్కరిస్తే ఎంపీగా ఆనాడు ఎందుకు దీక్షలు చేపట్టలేదో చెప్పాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటంతో భవిష్యత్‌పై ఆశతో ఉనికి కోసమే మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష నాటకానికి పొన్నం తెరలేపుతున్నారని విమర్శించారు. ఇప్పుడు దీక్ష చేస్తే ప్రజల్లో పేపరు జోకర్‌గా ఆభాసుపాలుకాక తప్పదని ఆయన పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడారు. 2013లో అప్పటి కలెక్టర్ స్మితాసబర్వాల్ కరీంనగర్‌లో 20ఎకరాల ప్రభుత్వ భూమి లేదని, రెండు ప్రైవేట్ మెడికల్ కళాశాలలున్నాయని ప్రభుత్వానికి నివేదిక పంపించింది నిజం కాదా చెప్పాలన్నారు. అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మెడికల్ కళాశాల మంజూరు చేయకుండా రిజెక్టు చేసింది వాస్తవం కాదా పొన్నం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, రామగుండంలో తప్పకుండా ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసి తీరుతారని స్పష్టం చేశారు. విమర్శించడం సరికాదని, కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధిపై కూడా వాఖ్యానిస్తే బాగుంటుందని అన్నారు. సరైన సలహాలు, సూచనలివ్వకుండా ఇలా ఉనికి కోసం విమర్శలు చేస్తే ప్రజల్లో చులకన అవుతారని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు ఎడ్ల అశోక్, గుంజపడుగు హరిప్రసాద్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్

హైటెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించాలి

సుభాష్‌నగర్: నగరంలోని అంబేద్కర్ నగర్‌లో గల హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఇళ్లపై నుంచి వెళ్లాయని వాటిని తొలగించాలని బీఎస్పీ నాయకులు కోరారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. హైటెన్షన్ విద్యుత్ వైర్ల వల్ల ప్రాణాపాయ స్థితి నెలకొందని వెంటనే దానిని తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరారు. కార్యక్రమంలో రాజ్‌కోటి, అనిల్‌కుమార్, ప్రభాకర్, అజయ్, నవీన్, ప్రకాశ్, సతీష్, పవన్, డానియెల్, తదితరులు పాల్గొన్నారు.

'గిద్దెపెరుమాళ్ల దేవస్థానం భూములను కాపాడాలి'

కరీంనగర్ టౌన్: నగరంలోని రాంపూర్ గిద్దె పెరుమాళ్ల దేవస్థానం భూములను కాపాడాలని టీడీపీ నగర అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య డిమాండ్ చేశారు. దేవస్థానం భూముల్లో అనధికారికంగా విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నందుకు నిరసనగా బుధవారం దేవాలయం ముఖద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దెపెరుమాళ్ల దేవస్థానానికి అనేక ఏళ్ల చరిత్ర కలిగి ఉందని, 80 సంవత్సరాల క్రితం ఒక భక్తుడు 46 ఎకరాల భూమిని దేవస్థానం అభివృద్ధి కొరకు ఇచ్చారని పేర్కొన్నారు. దేవస్థానం భూములను దేవాలయ అభివృద్ధి కోసమే వినియోగించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు అనసూర్య నాయక్, నందాల శివకుమార్, సందబోయిన రాజేశం, ఎస్కే సలీం, రాజమల్లయ్య, గూడ లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ఆంజనేయులు, ఇందు, రవీందర్, యూసుఫ్, శ్రీనివాస్, ప్రేంసాగర్, రాయమల్లు పాల్గొన్నారు.

డిగ్రీ సెకండ్ సెమ్ ఫలితాల్లో విద్యార్థుల హవా

శాతవాహన యూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ బుధవారం ప్రకటించిన డిగ్రీ సెకండ్ సెమ్ (సీబీసీఎస్) ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచారు. అత్యధిక ప్రతిభ చూపించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్స్, ప్రిన్సిపల్ అభినందించారు.

● అల్ఫోర్స్ ప్రభంజనం

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాల్లో 10/10 జీపీఏ సాధించినట్లు ఆయన వివరించారు. వినీత, ఫలయా, వి మౌనిక, హజ్రా ఉమే అమ్‌యాన్, సిహెచ్ రమ్య, టి సౌమ్య, తంజిల్ ఇఫ్రా తదితర 12 మంది విద్యార్థులు అత్యుత్మ ఫలితాలు సాధించగా 59 మంది 9.8 సాధించి మరోమారు విజయ దుందుంభి మోగించినట్లు ఆయన వివరించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

● అపూర్వ హవా

అపూర్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తాచాటారని కళశాల కరస్పాండెంట్ పి వేణు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కో ఎడ్యుకే షన్, మహిళా కళాశాల విద్యార్థులు ముగ్గురు 10 జీపీఏ, 10నుంచి 9.5 జీపీఏ లోపు 88 మంది, 9 నుంచి 9.5 వరకు 153 మంది విద్యార్థులు తమ సత్తను చాటారని వారు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్స్ వివి మనోహర్ రెడ్డి, మనోహర్, ఏఓ రవీందదర్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

వికాస్ విజయ కేతనం

వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగుర వేశారు. బీఎస్సీ, బీకాం విభాగాల నుంచి ఎనిమిది మంది 10 జీపీఏ సాధించారు. 86 మంది 9 నుంచి 10 వరకు జీపీఏ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్, చైర్మన్ సిరిపురం ఈశ్వర్ తెలిపారు.

● అరోర ప్రతిభ

అరోర విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. 15 మంది వరకు 10/10 ఎస్‌జీపీఏ సాధించారని కళశాల కరస్పాండెంట్ ఎంవి శేఖర్ తెలిపారు. బీఎస్సీలో 87 శాతం, బీకాంలో 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

● శ్రీ చైతన్య విజయదుందుభి

శ్రీ చైతన్య విద్యార్థులు విజయదందుంభి మోగించారు. మ్యాథ్స్ విభాగంలో ఎం దీపిక, లైఫ్‌సైన్ విభాగంలో కె హిరణ్మహి 10/10 ఎస్‌జీపీఏ, మరికొందరు 9.8 జీపీఏ పాధించినట్లు సెక్రటరీ, కరస్పాండెంట్ ఎం రమేష్‌రెడ్డి తెలిపారు.

● ఎస్ఆర్ఎం హవా

ఎస్ఆర్ఎం విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కళాశాల కరస్పాండెంట్ మంద తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. మ్యాథ్స్ విభాగంలో వి మౌనిక 9.8, వి రవళి 9.2, ఎన్ అఖిల, 9.1 జీపీఏ సాధించారని తెలిపారు.

● వాగేశ్వరి ప్రభంజనం

వాగేశ్వరి విద్యార్థులు ప్రభంజనం సృంష్టించారు. బీఎస్సీలో 25 కంటే ఎక్కువ మంది 10/10 జీపీఏ సాధించారని కరస్పాండెంట్ బీవీఆర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. బీకాంలో 10 మంది కంటే ఎక్కువ మంది 10/10 జీపీఏ సాధించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులు..


కే రవళి


ఎల్ వినీత


జమని


నజ్నీన్


జ్యోతి


మౌనిక



అయ్‌మన్


రావుఫ్


రమ్య


సౌమ్య


ఫిర్దోస్


ఇఫ్రా

అపూర్వ విద్యార్థులు..


జె.సౌమ్య


టి.సౌమ్య


దివ్య


సాగర్


చందన


సౌమ్య

వికాస్..


రమ్య


సౌమ్య

రేపు యోగా సంపత్ పుస్తక పరిచయం

కరీంనగర్ కల్చరల్: సమైక్య సాహితీ ఆధ్వర్యంలో భగవతి పాఠశాలలో శుక్రవారం సాయంత్రం 5:30 గంటలకు యోగా సంపత్ కుమార్ రాసిన హఠయోగ ప్రదీపిక పుస్తక పరిచయ సభ ఉంటుందని అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టిగోపాల్, కేఎస్ అనంతాచార్యలు ఒక ప్రకటనలో తెలిపారు. అతిథులుగా డాక్టర్ ఎడవెల్లి విజయేంద్రెడ్డి, దాస్యం సేనాధిపతి, భగవతి రమణారావు పాల్గొంటారని, గాజుల రవీందర్ పుస్తక పరిచయం చేస్తారని పేర్కొన్నారు.

తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మహాసభ

టవర్‌సర్కిల్: అసంఘటిత రంగంలో పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహా సభ ఆగస్టు 4న 11 గంటలకు నగరంలోని బద్దం ఎల్లారెడ్డిభవన్ ఏర్పాటు చేసినట్లు టేకుమల్ల సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో డిమాండ్లను పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు తెలిపారు. కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై మహా సభ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సీడీఎస్‌ఈ కార్యాలయం ముట్టడి : డీటీఎఫ్

కరీంనగర్ టౌన్: జిల్లా మాజీ డీఈవో కె లింగయ్య అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 4న పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీటీఎఫ్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు అటుకుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోహెడ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌లో డీఈవోగా పనిచేసి ఆదిలాబాద్ డీఈవోగా బదిలీపై వెళ్లినా ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిర్వహించ తలపెట్టిన ఈ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

6న జయశంకర్ జయంతి ఉత్సవాలు

కరీంనగర్ కల్చరల్: సిద్ధార్థ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 83వ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు డాక్టర్ కసప శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భౌతికవాది, ప్రముఖ రచయిత డాక్టర్ మలయశ్రీకి జీవన సాఫల్య పురస్కారాన్ని అందిస్తున్నామని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా మంత్రి ఈటల రాజేందర్, అతిథులుగా ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, టి సంతోష్ కుమార్, మేయర్ రవీందర్‌సింగ్, ఎంబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కేసీ కాళప్ప పాల్గొంటారని తెలిపారు. కవులు, రచయితలు, విద్యావేత్తలు, మేధావులు పాల్గొనాలని కోరారు.

వినాయక చవితికి ముందస్తు ఏర్పాట్లుచేయండి


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్నకాంగ్రెస్ కార్పొరేటర్లు

కరీంనగర్ టౌన్: 25న వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభమవుతున్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు నగర కమిషనర్ కె శశాంకకు వినతిపత్రం సమర్పించారు. బుధవారం కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ గందె మాధవి మహేశ్, కార్పొరేటర్లు అజిత్‌రావు, ఉమాపతి, సరిళ్ల రాజకుమారి ప్రసాద్, వైద్యుల శ్రీదేవి అంజన్‌కుమార్‌లు వినాయక చవితి ఏర్పాట్లపై కమిషనర్‌కు వివరించారు. ప్రతి సంవత్సరం పండగకు ముందే ఆగమేఘాలతో పనులు చేపట్టడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. ఈసారి అలా కాకుండా రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు. నగరమంతా లైటింగ్ ఏర్పాటు చేయాలని, నిమజ్జన ప్రాంతాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

- చల్మెడ ఆసుపత్రి ప్రొఫెసర్ నర్సింహారెడ్డి
- ఘనంగా తల్లి పాల వారోత్సవాలు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నర్సింహరెడ్డి, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రాజశ్రీ

మానకొండూర్: తల్లి పాలే బిడ్డకు ఆరోగ్యమని పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లి పాలు ఇచ్చి తంగా ఇవ్వాలని చల్మెడ ఆనందరావు ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ నర్సింహరెడ్డి తెలిపారు. మండలంలోని అన్నారం చల్మెడ ఆనందరావు మెడికల్ సంస్థ గ్రామీణ వైద్య శిబిరంలో కమ్యూనిటీ మెడిసిన్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసిపిల్లలకు తల్లి పాలతో వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు బండాకర్, రమ్య, శ్రీదేవి, నర్సింగారావు, సుధాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని రేకొండ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మామిడి అంజయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

శంకరపట్నం: మండలంలోని కరీంపేటలో బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపు విజయ, ఏఎన్ఎంలు బత్తిని మల్లిక, కనకలక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- హుజూరాబాద్ ఆర్డీవో బోయపాటి చెన్నయ్య



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో చెన్నయ్య

శంకరపట్నం: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హుజూరాబాద్ ఆర్డీవో బోయపాటి చెన్నయ్య వీఆర్వోలను హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూసర్వే విధానంపై బుధవారం ఆయన వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భూముల బహిరంగ విచారణలో వాస్తవాలను గుర్తించి రైతులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. స్థానిక తహసీల్దార్ రాజేశ్వరి, ల్యాండ్ సర్వే కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో టీం సభ్యులు నిత్యం గ్రామా ల్లో పర్యటించి రైతు సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల పర్యటనలో సమయ పాలన పాటించాలని సూచించారు. పలువురు వీఆర్వోల పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఆర్ఐ శ్రీనివాస్, పలు గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ



తిమ్మాపూర్: తిమ్మాపూర్ తహసీల్దార్‌గా జగత్‌సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పనిచేసిన కోమల్‌రెడ్డి కరీంనగర్ కలెక్టరేట్ సూపరింటెంట్‌గా బదిలీ అయ్యారు. దీంతో హుజురాబాద్ తహసీల్దార్‌గా పని చేసిన జగత్ సింగ్ తిమ్మాపూర్‌కు బదిలీపై వచ్చారు. జగత్ సింగ్ మాట్లాడుతూ మండలప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని భూములపై సమగ్ర సర్వే నిర్వహించి రికార్డులలో సరి చేయిస్తామన్నారు.

ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

శంకరపట్నం: మండలంలోని ఇప్పలపల్లిలో బుధవారం గణేష్‌రెడ్డి (25) అనే విద్యార్థి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గణేష్‌రెడ్డి ఇంటర్మీడియేట్ పూర్తి కావడంతో ఇంజనీరింగ్ సీట్ కోసం ఇటీవల ప్రయత్నించాడు. గణేష్‌రెడ్డి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మూడు దేవాలయాల్లో చోరీ

తిమ్మాపూర్: మండలం రేణికుంట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి మూడు దేవాలయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. శివాలయం, వీరబ్రహ్మేంద్రస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో సుమారు 11,700 రూపాయలు గల్లె పెట్టెలతో సహా ఎత్తుకెళ్లారు. కనపర్తి నరసింహచారి ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ సురేందర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భర్త కనబడడంలేదని ఫిర్యాదు

తిమ్మాపూర్: మండలంలోనిరామకృష్ణా కాలనీకి చెందిన తుడ్పటి పద్మ తన భర్త బాలయ్య(32) కనబడడంలేదని ఎల్ఎండీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జూన్ 24న ఇంటి నుంచి వెళ్లిన బాలయ్య రాలేదని తెలిపింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రమేశ్ తెలిపారు.

'ఉపాధ్యాయుల హక్కుల కోసం రాజీలేని ఉద్యమాలు'



సమావేశంలో మాట్లాడుతున్న నరహరి లక్ష్మారెడ్డి

చిగురుమామిడి: ఉపాధ్యాయుల హక్కులు సాధించడానికి రాజీలేని ఉద్యమాలు చేసిన ఘనత పీఆర్‌టీయూకే దక్కుతుందని ఆ సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండంల కేంద్రంలో పీఆర్‌టీయూ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ బలోపేతానికి సభ్యులంతా సమష్టిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎన్నికల పరిశీలకుడు మహేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాలి రాఘవరెడ్డి, ఉమాశంకర్, జి మోహన్, సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరావు, నర్సింహరావు శర్మ, రాజమల్లు, విక్రమ్, లింగారెడ్డి, రాజు, రమ, పద్మ తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా దుబ్బాక బాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా దొమ్మాటి కిష్టారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా పన్యాల రాజేశ్వర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు కేతిరి శైలజ, కార్యదర్శి చెప్యాల లింగయ్యలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకుడు మహేందర్‌రెడ్డి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ జిల్లా కార్యదర్శి భాస్కరాచారి



సమావేశంలో మాట్లాడుతున్న రంగు బాస్కరాచారి

మానకొండూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి సూచించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడడం ఖాయమన్నారు. కార్యకర్తలు ఇప్పటి నుంచే కష్ట పడాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో దేవంపల్లి ఎంపీటీసీ జీడీ వనిత, కేడీసీసీ సదయ్య పార్టీలో చేరడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, తిరుపతి, రమణ, తిరుపతిరాజు, కోటేశ్వర్, సతీష్, ప్రవీణ్, భూమయ్య, సంపత్, లక్ష్మారెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌కు రోజులు దగ్గర పడ్డాయి

- సీపీఐ రాష్ట్రకార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

చిగురుమామిడి: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని సీపీఐ రాష్ట్రకార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేకొండ గ్రామ గ్రామపంచాయతీ తొలి మహిళా ఇన్‌చార్జి మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్ మొగిళి గట్టవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి వారి కుటంబసభ్యులను పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ పతనం ఖాయమని అభిప్రాయపడ్డారు. నేరెళ్ల సంఘటనపై సీఎం కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇతరులు తప్పుచేస్తే ఒక రకంగా తన కుటుంబ సభ్యులు తప్పు చేస్తే మరో రకంగా ముఖ్యమంత్రి వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. నెరెళ్ల సంఘటనపై ప్రత్యేక విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎలగందుల రాజయ్య, పైడిపల్లి మల్లేశం, మాజీ జడ్పీటీసీ అందెస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ నాగేళ్లి లక్ష్మారెడ్డి, దుడ్డెల లక్ష్మీనారాయణ, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు గూడెం లక్ష్మి, ఉప సర్పంచ్ తమ్మిశెట్టి ప్రవీణ్‌కుమార్, మండల కొంరయ్య, తమ్మిశెట్టి రవీందర్,మొగిళి, రజినికాంత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ మార్చ్ బస్సు యాత్రను విజయవంతం చేయండి

చిగురుమామిడి: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ సేవ్ ఇండియా చేంజ్ ఇండియా అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ చివరి ఆగస్టు 1,2,3,4 తేదీల్లో తెలంగాణలో నిర్వహించనున్న లాంగ్‌మార్చ్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం కోరారు. ఆయన మాట్లాడుతూ పాలకులు బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా మార్చారని ఆరోపించారు. సమావేశంలో రజనీకాంత్, జీల సంపత్, రాజు, రెడ్డి మల్లయ్య, పోశయ్య, జంపయ్య, కోల శ్రీనివాస్, శంకర్, కిరణ్, సాగర్, దినేష్ తదితరులు ఉన్నారు.

బహిరంగ పోస్టర్ ఆవిష్కరణ

చిగురుమామిడి: ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ జిల్లాలో వైద్య కళాశాలలను మంజూరు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్ విమర్శించారు. మెడికల్ కళాశాల మంజూరు కోసం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆగస్టు 5న చేపట్టనున్న అమరణ నిరాహర దీక్ష పోస్టర్‌ను చిగురుమామిడి బస్టాండ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో మెడికల్ కళాశాలకు హామీ ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించిన ప్రభుత్వం కరీంనగర్ ప్రజలకు ఇచ్చిన హామీని ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగర మల్లేశం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోనేటి రాములు, సింగిల్ విండో మాజీ చైర్మన్ చిటుమల్ల శ్రీనివాస్, పోటు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, పూల లచ్చిరెడ్డి, బండమీది లింగయ్య, గజ్జెల రాములు తదితరులు ఉన్నారు.

శంకరపట్నం: మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈ నెల 5న కరీంనగర్‌లోని ఇందిరా పార్కు చౌక్ వద్ద చేపట్టబోయే ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సిద్ధిపేటకు రూ.వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేసి మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు చౌడమల్లా వీరస్వామి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ సదానందం, సీనియర్ నాయకులు పంజాల వేంకటేశం, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఈఎన్‌సీగా బాధ్యతల స్వీకరణ

తిమ్మాపూర్: జిల్లా ప్రాజెక్టుల ఇంజనీర్ ఇన్‌చీఫ్‌గా అనిల్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రాజెక్టు ముఖ్య ఇంజనీర్‌గా ఉన్న అనిల్‌కుమార్‌కు ఇటీవలే ఈఎన్‌సీగా పదోన్నతి లభించింది. మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ సీఈ మహేశ్, ఈఈ జగన్, కార్యాలయ సూపరిండెంట్లు జి శ్రీనివాస్, అనిల్, కార్యాలయ సిబ్బంది అనిల్‌కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తనయుడి చేతిలో తల్లి దారుణ హత్య

ఆస్తి, కుటుంబ తగాదాలే కారణం..

కరీంనగర్ క్రైం : కన్నతల్లినే కత్తితో అతిదారుణంగా నరికి చంపి తన కర్కషాన్ని చాటుకున్నాడో దుర్మార్గుడు. వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కొడుకు ఆ కన్నతల్లినే హత్య చేవాడు. ఆస్తి తగాదాలు, కుటుంబ గొడవల కారణంగా కరీంనగర్ కోతిరాంపూర్‌లో తనయుని చేతిలో తల్లి అతి దారుణంగా హత్యకు గురైంది. కోతిరాంపూర్‌లో నివాసం ఉంటున్న మొగిలి పోచమ్మ(60)ను ఆమె గదిలోనే ఆమె చిన్నకొడుకు మొగిలి ఎల్లయ్య(33) కత్తితో మెడపై నరికి హత్య చేశాడు. ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం జరిగింది. కొంతకాలంగా ఆస్తికి సంబంధించి సోదరులు, తల్లితో ఎల్లయ్య గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం తల్లి పోచమ్మ వద్దకు వెళ్లిన ఎల్లయ్య ఆమెతో గొడవపడి ఆగ్రహంతో ఇంటిలోనే ఉన్న కత్తితో ఆమెను నరికి చంపాడు. పోచమ్మ ఒక గదిలో ఒంటరిగా నివాసం ఉంటుండగా ఆమె చిన్నకొడుకు, భార్య, పిల్లలతో రాంనగర్‌లో ఉంటోంది. పోచమ్మ నివాసం ఉంటున్న గదిని తనకు ఇవ్వాలని కొంత కాలంగా తల్లితోపాటు, సోదరులతో గొడవపడుతున్నాడు. ఎక్లైయ్య ఖాళీగా ఉంటూ డబ్బుల కోసం భార్యను కొడుతుండేవాడు. దీంతో కోతిరాంపూర్ నుంచి ఎక్లైయ్య బార్య రాంనగర్‌లోని ఆమె పోదరు వద్దకు వెళ్లి అక్కడే నివాసం ఉంటున్నది. ఎక్లైయ్య కూడా రాంనగర్‌లో నివాసం ఉంటూ తరచుగా తల్లి పోచమ్మ వద్దకు వస్తుండేవాడు. బుధవారం మద్యాహ్నం ఎల్లయ్య తన తల్లి పోచమ్మ వద్దకు వచ్చి ఇళ్లు తనకు స్వాధీనం చేయాలని కోరగా ఆమె నిరాకరించటంతో ఆగ్రహం చెందిన ఎల్లయ్య పోచమ్మ ఇంటిలో ఉన్న కత్తిని తీసుకుని మెడపై నరికాడు. అక్కడికక్కడే మృతి చెందింది. పోచమ్మ చెత్త కాగితాలను సేకరిస్తూ జీవనాన్ని సాగిస్తున్నది. ఆమెకు ముగ్గురు కొడుకులు, కూతురు ఉండగా ఎల్లయ్య చిన్న కొడుకు. ఎల్లయ్య రెండేళ్ల కిందట మతిస్థిమితంతో బాధపడుతూ ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి కొడుకు ఫిర్యాదుతో కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శేష జీవితం సమాజ సేవలో...

సుభాష్‌నగర్: తన శేష జీవితం సమాజ సేవలోనని జిల్లా సహకార అధికారి కార్యాలయ సీనియర్ ఆడిటర్ ఇన్స్‌పెక్టర్ యామ లక్ష్మినారాయణ అన్నారు.



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న సిబ్బంది

బుధవారం నగరంలోని సహకార భవనంలో తెలంగాణ సహకార గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన 32 సంవత్సరాల ఉద్యోగ ప్రయాణంలో తోటి ఉద్యోగులు, అధికారు లు అందరు సహకరించారని తెలిపారు. తాను కూడా వారందరితో అలాగే కలిసి పని చేశానని అన్నారు. వారందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సహకార అధికారి జి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ లక్ష్మినారాయణ ఉద్యోగంలో చిన్న స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడని కొనియాడారు. విధి నిర్వహణలో నిబద్ధతగా వ్యవహరించి అధికారుల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ జమున, గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్ష, కోశాధికారులు బి రాజు, కరణ్‌కుమార్, నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె అశోక్‌కుమార్, జలాలోద్దీన్ అక్బర్‌సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ధర్నా, సీఎం దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్ క్రైం : ముస్తాబాద్ మండలం గన్నేరువరుపల్లి గ్రామానికి చెందిన గన్నె శంకరయ్య ఇసుక లారీ కిందపడి మృతి చెందిన ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం రాత్రి పీసీసీ అధ్యక్షుడు కటకం మృంత్యుంజయం ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ర రాజశేఖర్, యువజనకాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు నాగి శేఖర్, బోనాల శ్రీనివాస్, తదితరులున్నారు.



కోర్టు చౌరస్తాలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్వచ్ఛత వైపు అడుగులు



కరీంనగర్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రాష్ట్రాన్ని సంపూర్ణ బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించేందుకు అధికారులకు గడువు విధించింది. దీంతో బల్దియా అధికారులు మరుగుదొడ్ల నిర్మాణాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో వేగం పెంచారు. కరీంనగర్‌లో 420 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకుగాను ఇప్పటికే దాదాపుగా 80 శాతం వరకు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. మిగిలిన 20 శాతం మరుగుదొడ్లను కూడా పూర్తి చేసేందుకు బల్దియా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపడు తున్నారు.

● యూజీడీ కోసం రూ. 25 కోట్లతో ప్రతిపాదనలు

మరోవైపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులను పూర్తిచేసి పారిశుధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపడుతున్నారు. 2008 జూన్‌లో యూజీడీ పనులు ప్రారంభం కాగా ఇప్పటి వరకు ఎస్టీపీ తో పాటు 2,085 కిలోమీటర్ల పైపులైన్ పనులను పూర్తి చేశారు. మిగిలిన పైపులైన్ నిర్మాణ పనులతోపాటు ఇన్‌స్పెక్షన్ చాంబర్లను నిర్మించి యూజీడీని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు 25 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కూడా 25 కోట్ల రూపాయల మంజూరుకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రెండు మూడు రోజుల్లో అందుకు సంబంధించిన జీవో జారీ కానుందని తెలిసింది. ఈ నిధులను తీసుకువచ్చి యూజీడీని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ కృషి చేస్తున్నారు. మరోవైపు అధికారులు కూడా యూజీడీని పూర్తిచేసి ఇన్‌స్పెక్షన్ల చాంబర్లతో అనుసంధానం చేసి ఇంటింటా కనెక్షన్లు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. 76.50 కోట్ల రూపాయలతో ప్రారంభించిన యూజీడీ నిర్మాణ పనులు నత్తనడకన సాగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోగా ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా తొలి పర్యటనలో యూజీడీకి 50 కోట్ల రూపాయలు ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఐదు డివిజన్లను యూజీడీతో పూర్తిగా అనుసంధానం చేశారు. మొదటి విడతలో సుభాష్‌నగర్ విగ్రహం నుంచి ఎస్టీపీ వరకు, శ్రీపురం కాలనీ నుంచి ఎస్టీపీ వరకు పూర్తి చేశారు. దీంతో ఆయా ప్రాంతాలకు చెందిన 12 వేల ఇళ్ల నుంచి మురుగు నీరు ప్లాంట్‌కు చేరే అవకాశం ఉంది. మొత్తం 3500 ఇళ్లకు ఇన్‌స్పెక్షన్ చాంబర్లను ఇక్కడ నిర్మించారు. ప్రస్తుతం 8, 18, 19, 20 డివిజన్లలో యూజీడీ పనులు పూర్తికాగా 7వ డివిజన్‌లో మిగిలిన పనులను పూర్తి చేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో మరుగునీరు బయటకు కనిపించకుండా యూజీడీ గుండా గోపాలచెరువు సమీపంలోని ఎస్టీపీలో శుద్ధి చేస్తున్నారు. యూజీడీ పనులు పూర్తి చేయడంతోపాటు మరుగుదొడ్ల నిర్మాణాలు కూడా పూర్తయితే స్వచ్ఛ కరీంనగర్‌గా మారనుంది.

● పబ్లిక్ టాయిలెట్లపై దృష్టి

కాగా నగరంలోని అనేక ప్రాంతాల్లో నేరుగా మురుగునీటి కాలువలోకి మల, మూత్ర విసర్జన కలిపే ఇళ్లు కూడా ఉన్నాయి. వీటిలో కూడా వ్యక్తిగత మరు గుదొడ్లను నిర్మించడం లేదా, యూజీడీకి అనుసంధానం చేయాల్సిన అవసరం ఉంది. మరోవైపు నగరంలో ని బహిరంగ ప్రదేశాల్లో కూడా మల, మూత్ర విసర్జన జరపకుండా 500 మీటర్లకు ఒక పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాల్సి ఉంటుంది. ఇందుకోసం కొత్తగా పబ్లిక్ టాయిలెట్ల కోసం ప్రతిపాదనలను సిద్ధం చేశారే కాని పనులు ప్రారంభించలేదు.

వీటన్నింటిని పూర్తిచేసి స్వచ్ఛ కరీంనగర్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారిస్తుండడంతో త్వరలోనే కరీంనగర్ ఓడీఎఫ్ నగరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇసుక మాఫియా లారీలను ఆపకుంటే ప్రజల తిరుగుబాటు తప్పదు

టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్ : ఇసుక మాఫియా లారీలను యదేచ్ఛగా అనుమతిస్తూ గ్రామాల్లోని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలం గన్నెవారిపల్లె గ్రామానికి చెందిన బక్క శంకరయ్య బుధవారం ఇసుక లారీ ఢీకొని మృతి చెందాడని, ఇప్పటి వరకు ఇసుక లారీల కింద పడి చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభు త్వం 25 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాన్ని స్థానిక ఇళ్ల నిర్మాణానికి మాత్రమే అనుమతించాలని, లారీల ద్వారా ఓవర్ లోడ్‌తో హైదరాబాద్ తదితర పట్టణాలకు కమర్షియల్ అవసరాలకు తరలించడం వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన బక్క శంకరయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఇసుకపై 400 కోట్లు ఆదాయం వస్తుందని ప్రగల్భాలు చెబుతున్న ప్రభుత్వం ఇంకెంత మందిని చంపితే కళ్లు తెరుస్తుందో అర్థం కావడం లేదనిన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇసుక డబ్బులపై ఆశ పడక ప్రజా సంక్షేమం కోసం ఇసుక కమర్షియల్ ట్రాన్స్‌పోర్టును వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి

హుజూరాబాద్ టౌన్: జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాజీపేట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ నెల 5న జిల్లాలో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో వాగ్దానాలతో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వాటిని అమలు పరచడంలో వైఫల్యమైందన్నారు. గతంలో సీఎం కేసీఆర్ జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో సేవలు ప్రారంభించండి

కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

సుభాష్‌నగర్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో గురువారం నుంచి 24 గంటల వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ మాతాశివు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి గదులతోపాటు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి పరికరాల తరలింపు, ఎక్విప్‌మెంట్ మార్పు, ఫర్నీచర్, సిబ్బంది మొదలగు పనులను పరిశీలించారు. ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ఆసుపత్రిలో సేవలు ఎందుకు ప్రారంభించలేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుహాసినిని ప్రశ్నించారు. అయితే ఆసుపత్రిలో పూర్తిస్థాయి సేవలు అందించేందుకు పరికరాలు, సిబ్బందిని ఇంకా ఏర్పాటు చేయలేదని ఆమె తెలిపారు. దీనిపై కలెక్టర్ ఇన్ని రోజులుగా ఎందుకు తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం నుంచి పూర్తిస్థాయి సేవలందించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూలై 20న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి 150 పడకల మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం 350 పడకలు గల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో ప్రస్తుతం ఆసుపత్రి సూపరింటెండెంట్‌తోపాటు మరో ముగ్గురు గైనకాలజిస్టు డాక్టర్లు వైద్య సేవలందిస్తున్నారని, వారితోపాటు మరో ముగ్గురు డాక్టర్లను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకున్నామని తెలిపారు. వారితోపాటు ప్రతిమ, చల్మెడ వైద్య విద్యార్థులు, హౌజ్ సర్జన్స్ సేవలను కూడా వినియోగించుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు వైద్యులు వంతుల వారీగా వారానికి రెండు రోజులు ఓపి చూసేవారని, రెండు రోజులు ఆపరేషన్ థియేటర్ విధులు నిర్వహించేవారని తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఓపీతోపాటు ఆపరేషన్ థియేటర్, ఎమర్జెన్సీ డెలివరీలను కూడా నిర్వహిస్తారని తెలిపారు. అంతే కాకుండా ఒక మత్తు డాక్టర్, ఒక పిల్లల డాక్టర్, ఒక గైనకాలజిస్టు డాక్టర్ 24 గంటల వైద్య సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో పేద గర్భిణీలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతాయన్నారు.



ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రంను ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రధాన ఆసుపత్రి నుంచి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోకి గర్భిణులు, ఇతర సామగ్రిని యుద్ధ ప్రాతిపదికన తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుహాసిని, ఆర్ఎంవో డాక్టర్ శ్రీధర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు అందుబాటులో జన ఔషధ మందులు

పేద ప్రజలకు తక్కువ ధరలో జన ఔషధ మందులు అందించుటక వీలుగా ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రం ద్వారా మందులను అందుబాటులో ఉంచామని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం డాక్టర్ భూంరెడ్డి హాస్పిటల్ పక్కన భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఫార్మాస్యూటికల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రం మందుల దుకాణాన్ని, కామన్ సర్వీస్ సెంటర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన ఔషధ మందులు నాణ్యతతో తక్కువ ధరలలో లభిస్తాయని తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు ఈ కేంద్రంలో మందులు లభిస్తాయని తెలిపారు. అలాగే కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా గ్రామీణ ప్రజలకు కూడా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వ స్తాయన్నారు. ఈ సెంటర్ల ద్వారా ప్రజలు అన్ని రకాల సేవలను వినియోగించుకోవచ్చునని తెలిపారు. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ సీఈవో దినేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర హెడ్ రాజకిశోర్ పాల్గొన్నారు.

కట్టలు తెగిన కన్నీళ్లు..


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం : ఒకవైపు మానని గాయాలతో నిల్చోలేని పరిస్థితి.. మరోవైపు కుటుంబ సభ్యులు, ఆప్తులను చూసి ఏడుపును ఆపుకోలేక బోరుమన్నారు. చేయని తప్పుకు మాకు ఈ శిక్ష విధించడం ఎంత వరకు సమంజసమని బాధితుల ప్రశ్నిస్తున్నారు. మేము ప్రాణాలతో ఉంటామని అనుకోలేదని ఒకరు.. తనపై ఐదు లాఠీలు విరిగే వరకు కసిగా కొట్టారని ఇంకొకరు.. కులం పేరుతో దూషిస్తూ పోలీసులు కొట్టిన దెబ్బలను చూపిస్తూ మరొకరు.. కరెంట్‌షాక్, లాఠీ దెబ్బలు, రోకలిబండలు రకరకాల చిత్రహింసలకు గురిచేస్తూ మత్తు ఇంజక్షన్లు ఇస్తూ మళ్లీమళ్లీ కొడుతూ నాలుగు రోజులు నరకం చూపారని మరొకరు తమ బాధతలను తెలిపారు. నేరెళ్ల ఘటనలో నిందితులుగా ఉన్న ఎనిమిది మందికి కరీంనగర్ కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.. వారు బుధవారం రాత్రి కరీంనగర్ జైలు నుంచి విడుదలయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 2న నేరెళ్ల వద్ద లారీల దహనం కేసులో 4వ తేదీ అర్ధరాత్రి సిరిసిల్ల పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని ఒక కళాశాలలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు సిరిసిల్ల సీసీఎస్ ఎస్‌ఐ, 18 మంది డిస్ట్రిక్ట్ గార్డ్స్, ఎస్పీ స్వయంగా వచ్చి విపరీతంగా కొట్టారన్నారు. 8వ తేదీన కరీంనగర్ జైలుకు తీసుకురాగా జైలు సూపరింటెండెంట్ తమ గాయాలను చూసి వెనక్కి పంపించగా సిరిసిల్లకు తరలించి ఆసుపత్రి నుంచి రిపోర్టు తీసుకు వచ్చి 9వ తేదీన జైలులో రిమాండ్ చేశారని తెలిపారు. 12వ తేదీన తమ ఆరోగ్య పరిస్థితి గమనించిన జైలు సూపరింటెండెంట్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారన్నారు. కోర్టులో పోలీసులు కొట్టిన దెబ్బల గురించి చెప్పవద్దని, ఒకవేళ చెబితే కుటుంబ సభ్యుల్లో మహిళలపై వ్యభిచారం కేసులు, పురుషులపై గంజాయి, రౌడీషీట్ కేసులు నమోదు చేసి ఎన్‌కౌంటర్లు చేస్తామని పోలీసులు బెదిరించినట్లు బాధితులు రోదిస్తూ తెలిపారు.

● నేరెళ్లకు చెందిన కోల హరీష్ మాట్లాడుతూ తానని నేరెళ్ల వద్ద రోడ్డు ప్రమాదంలో భూమయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని చూడటానికి వెళ్లానని, అక్కడ జరిగిన లారీల దహనం ఘటనతో తనకెలాంటి సంబంధం లేదని తెలిపాడు. 4న అర్ధరాత్రి నాలుగు జీపులు, ఒక బస్సులో పోలీసులు నేరెళ్ల గ్రామానికి వచ్చి తనను బలవంతంగా వాహనంలో ఎక్కించుకొని వెళ్లారని తెలిపాడు. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికించారన్నాడు. 4న అర్ధరాత్రి నుంచి 7వ తేదీ వరకు కులం పేరుతో దూషిస్తూ ఎస్‌ఐ రవీందర్, కానిస్టేబుళ్లు నాలుగు లాఠీలు విరిగే వరకు కొట్టారని తెలిపారు.

● నేరెళ్లకు చెందిన పసుల ఈశ్వర్ మాట్లాడుతూ పోలీసులు తనను రహస్య ప్రాంతానికి తీసుకుపోయి చితకబాదారని, 5వ తేదీన సిరిసిల్ల ఎస్పీ తనపై లాఠీతో తీవ్రంగా కొట్టాడని తెలిపాడు. కొట్టిన విషయాన్ని కోర్టులో చెబితే వ్యభిచారం, గంజాయి కేసులు నమోదు చేసి ఎన్‌కౌంటర్ చేస్తానని ఎస్పీ బెదిరించడంతో కోర్టులో భయంతో చెప్పలేదని అన్నాడు. తమకు పోలీసులతో ప్రాణగండం ఉందని, రక్షణ కల్పించాలని వేడుకున్నాడు. తనకు కరెంట్ షాక్ కూడా ఇవ్వడంతో తట్టుకోలేక పోయానని, ప్రాణాలతో బయట పడతానని అనుకోలేదని అన్నాడు.

● గంధం గోపాల్ మాట్లాడుతూ 15 రోజుల కిందటనే లారీ ప్రమాదంలో తన సోదరుడు గంధం మల్లేశం మృతిచెందాడని రోదిస్తూ తెలిపాడు. లారీల దగ్ధంలో తనకు ఎలాంటి సంబంధం లేదని అయినా కూడా తనను పోలీసులు అదుపులోకి తీసుకొని మత్తు ఇంజక్షన్లు ఇస్తూ నాలుగు రోజులపాటు తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశారని, విషయాన్ని బయటకు చెబితే ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించారని తెలిపా డు.

● నేరెళ్ల మాజీ సర్పంచ్ బానయ్య మాట్లాడుతూ ఇసుక మాఫియా ఆగడాలతో లారీ ప్రమాదాల్లో చాలా మంది మరణించారని అయినా కూడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. జూలై 2వ తేదీన ఎరుకల భూమయ్య మృతిచెందిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు, సిరిసిల్ల సీఐలకు ఫోన్ ద్వారా తెలియజేశానని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులతోపాటు మూడు గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకొని లారీలను దహనం చేశారని, తనకు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని తెలిపాడు. 4న అర్ధరాత్రి ఇంటికి వచ్చిన పోలీసులు తనను అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతానికి తరలించి 8 మంది బట్టలు విప్పించి లాఠీలు, రోకలిబండలు, కరెంట్ షాక్‌లతో చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. 5న ఎస్పీ తమ వద్దకు వచ్చి బానయ్య ఎవరని పిలిచి కులం పేరుతో దూషించి లాఠీలతో చితకబాదారన్నాడు.

ఈ సందర్భంగా బాధితులందరు మాట్లాడుతూ కూలి చేసుకునే మా కుటుంబాలు నెలరోజులపాటు ఊరు కాని ఊరు వేములవాడలో ఎలా బతకాలన్నారు. జైలు నుంచి నేరెళ్ల ఘటన బాధితులు విడుదలవుతున్న విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పొన్నం ప్రభాకర్, తదితరులు జైలు వద్దకు చేరుకొని బాధితులను ఓదార్చారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న బాధితుల గాయాలు 28 రోజుల తర్వాత మానకుండా అలాగే ఉండడంతో బాధితులు నడవడానికి ఇబ్బంది పడు తున్నారు. నెల రోజులపాటు వేములవాడ విడిచి బయ టకు వెళ్లరాదని కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో రాజన్న సిరిసిల్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ వేములవాడలో నెల రోజులపాటు వసతి, భోజనం ఏర్పాటు చేశారు. జైలు నుంచి విడుదలైన బాధితులను వేములవాడ వరకు బస్సును ఏర్పాటు చేశారు. సందర్భంగా బండి సంజ య్ మాట్లాడుతూ బాధితులను పోలీసులు కొట్టలేదని చెబుతున్న అధికారులు 15 రోజులపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు చికిత్స నిమిత్తం ఉంచారని ఆయన ప్రశ్నించారు. ఘటనకు బాధ్యులైన ఎస్పీ, ఎస్‌ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు. రాజకీయ పార్టీలు బాధితులకు న్యాయం అందించడానికి పోటీ పడుతున్నాయని అంతేకాని మైలేజ్ కోసం కాదన్నారు.

● ప్రభుత్వం ఎస్పీని వెనకేసుకొస్తుంది...

బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి


నేరెళ్ల ఘటనలో అమాయకులను చిత్రహింసలు పెట్టిన ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలి. ఎస్సీ కమిషన్, హైకోర్టు నుంచి ఎస్పీని, పోలీసులను ప్రభుత్వం కాపాడలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అమాయకులపై కేసులు ఎత్తివేసి ఎస్పీతోపాటు బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలి. న్యాయం జరిగే వరకు బాధితులకు అన్నిరకాలుగా అండగా ఉంటాం.

● భారీగా చేరుకున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..

నేరెళ్ల ఘటన బాధ్యులు 8 మంది విడుదల అవుతున్నారని తెలుసుకున్న బీజేపీ, కాంగ్రెస్, సీపీఎంలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా జైలు వద్దకు చేరుకున్నారు. ముఖ్య నాయకులను మాత్రమే జైలు ఆవరణలోకి అనుమతించగా జైలు పెట్రోల్ బంక్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అందరిని అక్కడే నిలువరించారు. సాయంత్రం 5 గంటల నుంచి మీడియా, రాజకీయ పార్టీల నాయకులు, జైలు వద్దనే వేచి ఉండగా రాత్రి 8:10 గంటలకు బాధితులను విడుదల చేశారు. బాధితులకు ముగ్గురు న్యాయవాదులు వేర్వేరుగా పూచీకత్తులు సమర్పించటం, బెయిల్ ఉత్తర్వులు పొందటంతో జైలుకు అందరి బెయిల్ ఒకేసారి రాలేదు.

వైద్య చికిత్సలు అందించాలి...

- కోల దేవయ్య, నేరెళ్ల బాధితుడు హరీష్ తండ్రి



నేరెళ్ల ఘటనలో పోలీసులు నా కొడుకును అన్యాయంగా ఇరికించారు. ఇప్పటికీ గాయాలతో బాధపడుతున్నాడు. బెయిల్ వచ్చినా కూడా లాభం లేకుండా పోయింది. కూలీనాలి చేసుకునే వాళ్లం నెలరోజులపాటు వేములవాడలో ఎలా బతుకుతాం.

● కేసులు ఎత్తివేసి న్యాయం చేయాలి

పసుల రాజయ్య, నేరెళ్ల బాధితుడు ఈశ్వర్ తండ్రి



కూలీ బతుకులు మావి ఊరువిడిచి వేములవాడలో నెల రోజులు ఉండాలంటే ఎలా సాధ్యమవుతుంది. ఇది ధర్మం కాదు. పోలీసుల కేసు నుంచి విముక్తి కలిగించాలి. కేసులు ఎత్తివేసి న్యాయం చేయాలి.

● తండ్రి కోసం పిల్లలు ఏడుస్తున్నారు..

కవిత, (బాధితుడు మహేష్ భార్య), రాంచంద్రాపూర్



నాన్న ఎక్కడున్నాడని పిల్లలు అడిగితే 28 రోజు ల నుంచి తాను వస్తాడంటూ నిత్యం బుజ్జగిస్తున్నాను. నెల రోజుల పాటు వేములవాడలో ఉండాలంటే మా బతుకులు ఏమైపోతాయి. కూలీనాలీ చేసుకుని బ తికే మా పై తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు స మంజసం. మాకు న్యాయం జరిపించాలి.

● కష్టం చేస్తేనే బతుకుతాం...

గందం లావణ్య (గంధం గోపాల్ భార్య), నేరెళ్ల



నిత్యం కూలీకి వెళితేనే పూటగడిచేది. భర్త జైలుకు వెళితే భార్యపిల్లలం ఏమి కావాలి. ఇప్పుడు నెల రోజుల వరకు ఇంటికి రాకుండా షరతులు పెట్టడం బాధాకరం. గోపాల్ శ్వాసతీసుకోవటానికి కష్టం అవుతున్నది. వైద్యం సేవలు అందించి ఆదుకోవాలి.

● మెరరుగైన వైద్యం అందించాలి

చెప్యాల మాధవి(బాలరాజు భార్య), నేరెళ్ల

కనీసం నడవలేని స్థితిలో ఉన్న తన భర్తకు ప్రభుత్వం వైద్యం చేయించాలి.



పేదలపై పోలీసులు ఇంతదారుణంగా ప్రవర్తించటం క్షమించరానిది. అర్ధరాత్రి పోలీసులు ఇంటికి వచ్చి వాహనంలో తీసుకుపోయారు. నాలుగు రోజుల పాటు అడ్రస్ తెలియకుండాచిత్రహింసలకు గురి చేశారు.

బాలుడి ప్రాణం తీసిన

టీవీ రియాల్టీ షో..!

కిరోసిన్ ఊదుతూ.. ప్రమాదానికి గురై, చికిత్స పొందుతూ మృతి

మంథని: వినోదాన్ని పంచాల్సిన టీవీల్లో కార్యక్రమాలు ప్రాణాలు తీస్తున్నాయి. అవగాహన లేకుండా ప్రమాదకరమైన రియాల్టీ షో అనుకరిస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక హనుమాన్‌నగర్‌లో రియాల్టీ షో ప్రయోగం వికటించి దాసరి విశ్వనాథ్(12) అనే బాలుడు మృతి చెందాడు. గత 31న దాసరి భూదేవి-లచ్చయ్యల ఇంట్లో ఎవరూ లేరు. అదే సమయంలో ఓటీవీలో వస్తున్న రియాల్టీ షో చూసిన వారి మనుమడు కాశీవిశ్వనాథ్ నోట్లో కిరోసిన్ పోసుకొని ఊదే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో అగ్గి పుల్ల గీకడంతో ప్రమాదవశాత్తు కిరోసిన్‌కు అంటుకుంది. దీంతో విశ్వనాథ్ శరీరానికి మంటలు అంటుకోవడంతో తట్టుకోలేక ఆరుపులు పెట్టాడు. ఇది గమనించిన చుట్టుపక్కల వారు ఇంట్లోకి వచ్చారు. కాలుతున్న బాలుడిని ఆసుపత్రికి తరలించారు. 70 శాతం వరకు కాలిన శారీరంతో పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల పాటు చికిత్స పొందిన విశ్వనాథ్ బుధవారం మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. విశ్వనాథ్ ప్రమాదానికి గురైన తీరుపై కుటుంబ సభ్యులు స్పందించడం లేదు. తమకు బాలుడి మృతిపై ఎలాంటి పిటిషన్ ఇవ్వలేదని, మృతి చెందినట్లు మాత్రమే ఆసుపత్రి నుంచి సమాచారం వచ్చిందని, సంఘటను సబంధించిన పూర్తి వివరాలు స్పష్టంగా తెలియరాలేదని ఎస్‌ఐ ఉపేందర్‌రావు తెలిపారు.


విశ్వనాథ్(ఫైల్ ఫోటో)

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

దంపతులకు తీవ్ర గాయాలు.. భర్త మృతి



తీవ్ర గాయాలపాలైన రమేశ్.. గాయాలపాలైన ఎల్లమ్మ

బోయినపల్లి : పొట్టకూటి కోసం పల్లె గ్రామాలను తిరుగుతూ తల వెంట్రుకలు సేకరించే వ్యాపారం చేసి తిరిగి ఇంటికి వెళ్తున్న దంపతులను విధి వెంటాడింది. మద్యం తాగిన డ్రైవర్ లారీని అజాగ్రత్తగా నడిపి ఆ దంపతులు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులిద్దరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భర్త మృతి చెందాడు. కరీంనగర్ పట్టణంలోని కిసాన్‌నగర్‌కు చెందిన పస్త రమేశ్ (35) అతని భార్య ఎల్లమ్మలు పల్లెగ్రామాల్లో ఇంటింటి కి తిరుగుతూ తల వెంట్రుకల వ్యాపారం చేస్తారు. బుధవారం బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వారి చిరువ్యాపారా న్ని ముగించుకుని తిరిగి వెళ్తున్నారు. వెంకట్రావుపల్లి వద్ద కరీంనగర్ నుంచి వస్తున్న లారీ వీరిద్దరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టింది. దీంతో దంపతులిద్దరు కిందపడిపోగా రమేశ్ రెండు కాళ్లపై లారీ టైర్లు వెళ్లడంతో కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. ఎల్లమ్మకు కూడా తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. రమేశ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. డ్రైవర్ మహ్మద్ సికిందర్‌ను స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక లారీ ఢీకొని రైతు మృతి

ముస్తాబాద్ : వ్యవసాయ సామగ్రి కోసం ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా పోత్గల్ గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం ఇసుక లారీ ఢీకొనడంతో గన్నె శంకరయ్య (60) అనే రైతు మృతి చెందాడు. గన్నెవానిపల్లె గ్రామానికి చెందిన శంకరయ్య వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంపై ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని వస్తుండగా పోత్గల్ శివారులో ఇసుక లారీ ఢీ కొనడంతో రోడ్డు పక్కన ఉన్న కందకంలో పడిపోయాడు. శంకరయ్యకు తీవ్ర గాయాలు, కొడుకు సతీష్‌కు స్వల్పగాయాలయ్యాయి. శంకరయ్యను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా సాయంత్రం మృతి చెందాడు.

శ్రీరాంసాగర్‌కు మహర్దశ

● ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు ● కాలువల ఆధునీకరణ, ఎత్తిపోతల కోసం రూ.1090 కోట్లు
● షానగర్, కొండాపూర్, రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌస్‌ల నిర్మాణం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు మహర్దశ సంతరించుకోనుంది. ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు నింపేందుకు ప్రభుత్వం సంకల్పించింది. కాలువల ఆధునికీకరణతోపాటు ఎత్తిపోతల కింద నీటిని మళ్లించేందుకు ప్రభుత్వం రూ.1090 కోట్ల నిధులను కేటాయించింది. టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఈ నెల 10న పోచంపాడ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 4.50 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరందించాలనే లక్ష్యంతో షానగర్, కొండాపూర్, రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌజ్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఏడాది పాటు కాకతీయ కాలువలు నీటితో కలకలలాడనున్నాయి. శ్రీరాంసాగర్‌లోకి వచ్చే మిగులు జలాలను దిగువనున్న మెట్ట ప్రాంతాలకు తరలించే ఉద్దేశ్యంతో నిర్మించిన వరద కాలువ ఇకపై శ్రీరాంసాగర్‌ను నింపే కాలువగా మారనుంది. ఎగువ నుంచి వరద నీరు రాని సందర్భంలో ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ నుంచి వరద కాలువ ద్వారా శ్రీరాంసాగర్‌లోకి ఎత్తిపోయాలని ప్రభుత్వం పథకం రూపొందించింది. కాళేశ్వరం నుంచి సుందిళ్లకు, తదుపరి అన్నారం, ఎల్లంపెల్లి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోస్తారు. తర్వాత ఎల్లంపెల్లి నుంచి మధ్యమానేరు ఎత్తిపోతల పథకంలో భాగంగా రామడుగు మండలం షానగర్ వద్ద 102 కి.మీ. వద్ద గల వరద కాలువలో నీటిని పోస్తారు. ఇక్కడ గేట్లతో కూడిన అడ్డుకట్ట ఏర్పాటు చేసి 30 మీటర్ల నీటిని వరద కాలువలో నిల్వ చేస్తారు. దిగువన గల మధ్యమానేరులోకి గ్రావిటీ కాలువ ద్వారా నీటిని తరలిస్తారు. అవసరమున్నప్పుడు గేట్లను మూసివేసి వరద కాలువలో నిలిచి ఉండే నీటిని ఎగువకు మళ్లీ వరద కాలువలోకే ఎత్తిపోస్తారు. ఇందుకుగాను మేడిపల్లి మండలం కొండాపూర్ వద్ద, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్ రావుపేట వద్ద మరో రెండు గేట్లతో కూడిన అడ్డుకట్టలను నిర్మిస్తారు. షానగర్ వద్ద నుంచి మేడిపల్లి మండలం కొండాపూర్ వరకు ఒకసారి, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేట వరకు మరోమారు వరద కాలువలోనే ఎత్తిపోసిన తర్వాత మూడోసారి శ్రీరాంసాగర్‌లోకి ఎత్తిపోస్తారు. ప్రతి రోజు ఒక టీఎంసీ చొప్పున 60 రోజుల పాటు 60 టీఎంసీలను ఎస్సారెస్పీలోకి ఎత్తిపోసేలా ప్రభుత్వం రూపకల్పన చేసింది. ఈ మేరకు జీవోఆర్‌టీ నెం.443 ద్వారా ఏప్రిల్ 20, 2017న మంజూరు వచ్చింది. ఇందుకు వరద కాలువ లైనింగ్, కట్టల బలోపేతం తదితరాలకు రూ.1,067 కోట్లను మంజూరు ఇచ్చిన ప్రభుత్వం టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేసింది.


ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేటలో వరద కాలువ

● వరద కాలువ ద్వారా ఎస్సారెస్పీలోకి నీరు..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో మిగులు నీటిని గోదావరిలోకి వదలకుండా వరద కాలువకు మళ్లించి భూగర్భ జలాలను పెంచాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిన వరద కాలువ ద్వారా ఇప్పుడు నీటిని ఎస్సారెస్పీలోకి మళ్లించే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2005లో నిర్మాణం ప్రారంభమైన ఇందిరమ్మ వరద కాలువ 22 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉంది. వరద కాలువ ప్రాథమిక అంచనా స్వయం రూ.4,280 కోట్లు ఉండగా, గత ఏడాది వరకు రూ.4,640 కోట్లను వెచ్చించారు. ప్రస్తుతం రూ.1,067 కోట్లతో వరద కాలువను రివర్స్ పంపింగ్‌కు అనుకూలంగా తీర్చిదిద్దనున్నారు. 3 పంపుహౌజ్‌ల నిర్మాణానికి 50 ఎకరాల భూమిని సేకరించి, 15 పంపులతో నీటిని ఎత్తిపోస్తారు. ఇప్పటివరకు భూ సేకరణ పూర్తి కాలేదు. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో పంపుహౌజ్ నిర్మాణ పనులు చేపట్టనుండగా, ఇప్పటివరకు అక్కడ ఎలాంటి ఏర్పాట్లు లేవు. ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేటలో పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ కూడా 15 ఎకరాల భూమిలో పంపుహౌజ్ నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండగా, రైతులకు ఇప్పటివరకు పరిహారం అందించలేదు. ఈ నెల 10న సీఎం కేసీఆర్ పోచంపాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌజ్ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే వరద కాలువ పక్కన భూమిని చదును చేయడంతో పాటు పెద్ద ఎత్తున వాహనాలు కూడా చేరుకున్నాయి. భూమి చదును చేస్తున్న సమయంలోనే భూములు కోల్పోయిన రైతులు పరిహారం ఇవ్వకుండా ఎలా చేస్తారంటూ పనులు అడ్డుకున్నారు.

డిగ్రీ సెకండ్ సెమ్ ఫలితాలు విడుదల

శాతవాహన యూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో మేలో నిర్వహించిన డిగ్రీ సెకండ్ సెమ్ సీబీసీఎస్ పరీక్ష ఫలితాలను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ టి భరత్ బుధవారం విడుదల చేశారు. బీఏ బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఏ(ఎల్) ఫలితాల్లో 28 శాతం ఉత్తీర్ణత సాధించారని, 2,156 మంది డిటేన్ (అనర్హత) పొందినట్లు ఆయన వివరించారు. బీఏలో 21, బీకాం24.62, బీఎస్సీ33.30, బీబీఏ47.12, బీఏ(ఎల్)ల13.79 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫలితాల వివరాలు శాతవాహన యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

4న ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలను ఈనెల4న నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి అండర్-14, 16, 18, 20 విభాగాల్లో బాల, బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు తిరుపతి, నందెల్లి మహిపాల్, సంయుక్త కార్యదర్శి కడారి రవి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను 12,13 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాషస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువపత్రంతోపాటు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోతో 9 గంటలకు హాజరు కావాలని వారు కోరారు.

డిజిటల్ విధానంతో
దోచుకుంటున్న డిస్ట్రిబ్యూటర్లు

● తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ రామకృష్ణగౌడ్

జగిత్యాల టౌన్: రాష్ట్రంలోని సినిమా థియేటర్లలో డిస్ట్రిబ్యూటర్లు డిజిటల్ పేరుతో దోచుకుంటున్నారని తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ శుభకార్యానికి రామకృష్ణ గౌడ్ హాజరై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో 2,200 సినిమా థియేటర్లు ఉన్నాయన్నారు. డిజిటల్ పేరుతో ఒక్కో థియేటర్‌లో వారానికి రూ.11 వేల చొప్పున డిస్ట్రిబ్యూటర్లు వసూలు చేయడం బాధాకరమన్నారు. నిజానికి సినిమాను డిజిటల్‌లో చూపించేందుకు కేవలం రూ.2500 మాత్రమే ఖర్చు అవుతుందని తెలిపారు. చిన్న నిర్మాతలకు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండగా ఉంటూ సినిమాల రిలీజ్ కోసం పాటుపడేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. సురేష్ బాబు, అల్లు అరవింద్, రమేష్ ప్రసాద్‌లాంటి నిర్మాతల చేతుల్లోనే తెలుగు రాష్ట్రాల సినిమా థియేటర్లు ఉన్నాయని, ఇండస్ట్రీలో వారిదే పైచేయిగా మారిందని చెప్పారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణకు చెందిన నిర్మాతలు పోటీ చేసి ఈసీ మెంబర్లుగా గెలుపొందామని వివరించారు. రాబోయే రోజుల్లో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో తెలంగాణదే ఆధిపత్యం జరిగేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు సినిమాపై ప్రస్తుతం జీఎస్టీ ప్రభావం పడిందని, దీంతో చిన్న సినిమాలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. థియేటర్లలో అధిక ధరలకు తిను బండారాలు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులు అధికమయ్యాయని, వాటిని నిరోధించడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం రెండోసారి తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్‌గా ఎన్నికయిన రామకృష్ణ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గుడాల రాజేష్ గౌడ్, కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ అధినేత గుండేటి రాజు, టీడీపీ నాయకుడు గాజుల నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రతాని రామకృష్ణ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

రామడుగు: రామడుగు మండలం దేశరాజ్‌పల్లిలో వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ ఇన్‌చార్జి మెడిపల్లి సత్యం పరామర్శించారు. సీపీఐ మండల కార్యదర్శి ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి తల్లి సుశీలమ్మతో పాటు ఆదే గ్రామానికి చెందిన ఎల్కపల్లి ఐలయ్య, గజ్జల హన్మండ్లు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి ఇళ్లకు వెళ్లిన సత్యం హన్మండ్లు కుటుంబానికి రూ 5వేల ఆర్థిక సహయాన్ని అందించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు అమిరిసెట్టి సుధాకర్, బండ అజయ్‌రెడ్డి, నేరెళ్ల వెంకటేశం, కోరె గట్టయ్య, అనుపురం వెంకటేషగౌడ్, దొబ్బల మధు, నక్క శ్రీనివాస్, అనందరావు, సంతోష్ తదితరులు ఉన్నారు

శాంతియుతంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సై స్వరూప్ రాజ్

గంగాధర : రానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలను గంగాధర మండలంలోని గ్రామ గ్రామాన శాంతియువ వాతారణంలో నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై స్వరూప్ రాజ్ పిలుపు నిచ్చారు. మండలంలోని గ్రామాల్లోని నవ రాత్రి ఉత్సవ కమిటీల బాధ్యులతో బుధవారం గంగాధర ఠాణాలో ఏర్పాటు చేసిన శాంతి సదస్సులో ఎస్సై మాట్లాడారు. గ్రామ గ్రామాన, వీధి వీధిన ఏర్పాటు గణేశ్ నవరాత్రోత్సవాను పురస్కరించుకుని ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద డీజేలు పెడితే ఉపేక్షించేదిలేదని, మైకులు పెట్టిన విధిగా తమ అనుమతి తీసుకోవాలని సూచించారు. పోలీసుశాఖ చేసే సూచనలు, ఆదేశాల మేరకు నిమజ్జనం ఊరేగింపులు, సమయ పాలన పాటించాలని, అల్లర్లకు తావులేకుండా జాగ్రత్త పడాలని ఉత్సవ కమిటీలకు ఎస్సై స్వరూప్ రాజ్ వివరించారు. ఈ సదస్సులో గంగాధర సర్పంచ్ వైద రామానుజం, గ్రామ గ్రామం నుంచి తరలివచ్చిన గణేశ్ ఉత్సవ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

పొన్నం ఆమరణ నిరాహార దీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గంగాధర : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టనున్న ఆమరణ నిరాహారదీక్ష వాల్ పోస్టర్‌ను బుధవారం గంగాధర చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తే ఎంతో మంది మెడికల్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని, ఈ విషయాన్ని విద్యార్థులు, మేధావులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రామిడి రాజిరెడ్డి, నారాయణపూర్, గంగాధర సర్పంచ్‌లు బత్తిని సత్యనారాయణ, వైద రామానుజం, మాజీ ఎంపీపీ పడితపల్లి కిషన్, మండలశాఖ నాయకులు చిప్ప చక్రపాణి, కొలెపాక స్వామి, కోల లింగారెడ్డి, గుండెల్లి మల్లేశం, గుర్రం నర్సాగౌడ్, బత్తిని తిరుపతిగౌడ్, ఆదిపల్లి నరేశ్, కోల ప్రభాకర్ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చొప్పదండిలో

చొప్పదండి: 5న కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిర్వహించే ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్‌ను చొప్పదండిలో కాంగ్రెస్ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, ఎంపీటీసీ ముద్దసాని రంగన్న, నాయకులు ముద్దం తిరుపతి, అశోక్, మహేశుని మల్లేశం, కట్టెకోల లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామడుగులో

రామడుగు: కరీంనగర్‌లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆగస్టు 5న చేపట్టనున్న ఆమరణ నిరహార దీక్షకు సంబందించిన వాల్‌పోస్టర్లను రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, గొనేపల్లి బాలాగౌడ్, బొమ్మరవేణి తిరుపతి, నీలం దేవకిషన్, రేణికుంట బాపురాజు, జె వీరయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి' పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలి

చొప్పదండి: కల్యాణలక్ష్మి పథకాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నెరుమట్ల మోహన్ అన్నారు. బుధ వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబిధారులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వెంటనే గెజిటెడ్ హోదా గల అధికారిని ప్రతి మండలానికి నియమించాలన్నారు. ఈ సమావేశంలో లంక అజయ్, శ్రీనివాస్, అనిల్, కొంరయ్యలు పాల్గొన్నారు.

చొప్పదండిలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీచైతన్య డిగ్రీ కళా శాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్ విద్యార్థులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువరాజ్, మల్లేశ్, కరమ్‌చందు, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

చొప్పదండి: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై చిన్నచూపు చూస్తుందని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యదర్శి తాడూరి శివకృష్ణ, సాయి కృష్ణ, చాణక్య, సంపత్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఈ బోర్‌ను బాగుచేయరూ..

● 6 నెలలుగా పనిచేయని బోర్



చొప్పదండిలో నిరుపయోగంగా ఉన్న బోర్

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలోని ఓ హ్యాండ్‌బోర్ ఆరు నెలలుగా పనిచేయడం లేదు. చొప్ప దండిలోని విజయనగరం పరిధిలోని తొగురుమామిడి కుం టకు వెళ్లేదారిలో ఈ బోర్ ఉండగా సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో బోర్ మట్టిలో కూరుకుపోయింది. అప్పటి నుంచి ఈ బోర్ పనిచేయడం లేదు. సంబంధిత అధికారులు బోరు గురించి పట్టించుకోకపోగా అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బోర్‌ను బాగు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45	దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
PVR - మాదాపూర్ 4.10,10.30	- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
PVR - బంజారాహిల్స్ 10.15,7.55	- ఉప్పల్ 10.50,7.40
PVR - పంజాగుట్ట 11.00,7.25	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
PVR - కూకట్‌పల్లి 12.40,7.15	- అత్తాపూర్ 10.50,4.30
INOX - బంజారాహిల్స్ 1.30,7.40	- కాప్రా 10.50,4.40
INOX - కాచిగూడ 1.00, 7.10	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- అమీర్‌పేట్ 10.45,10.50	- ఎల్.బి.నగర్ 2.10.,7.45
- శామీర్‌పేట్ 4.50	షా - చింతల్ 11.15,6.15
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
Cine Planet - కొంపల్లి 10.45,7.40	

రాధికా - వరంగల్	తేజా మ్యాక్స్ - సూర్యాపేట్	మహేశ్వరి - కొత్తగూడెం
నర్తకి ఎ/సి - ఖమ్మం	కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ	భద్రాద్రి - భువనగిరి
రాజా డీలక్స్ - కరీంనగర్	శ్రీనివాస - సిద్దిపేట	నటరాజ్ - జగిత్యాల
అశోకా - నిజామాబాద్	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	రాజేష్ - గోదావరిఖని	70 ఎంఎం ఎ/సి జడ్చర్ల


రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎ/సి -అబిడ్స్ 11.30AM
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	
రామకృష్ణ - వరంగల్	రంగ ఎ/సి - వనపర్తి	కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం

Releases - 9296509333 / 9989522999



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్	రాజా డీలక్స్ - కరీంనగర్	నటరాజ్ - హుస్నాబాద్	నవరంగ్ - గద్వాల్
శ్రీదేవి - నిజామాబాద్	తిరుమల ఎ/సి - నిర్మల్	పరమేశ్వర - కొత్తగూడెం	రామకృష్ణ - వరంగల్
నటరాజ్ - ఆదిలాబాద్	రంగ ఎ/సి - వనపర్తి	సితారా - సంగారెడ్డి	రాఘవ - మిర్యాలగూడ
కిన్నెరసాని - ఖమ్మం	సాయిబాలాజీ - సత్తుపల్లి	వాసవి ఎ/సి - మధిర	

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మూసాపేట్ 6.15PM	Cinépolis - కూకట్‌పల్లి 5.10PM
ఉప్పల్ 4.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 2.20PM
PVR కూకట్‌పల్లి 10.30PM	Cinépolis 4.55PM GLOBAL

రేపే బ్రహ్మాండమైన విడుదల



చిన్మయానంద ఫిలింస్, త్రూ పిఆర్‌కె ఫిలింస్ రిలీజ్ - 9154578901

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	??? - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహ నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ - కోదాడ

మరియు మీ అభిమాన థియేటర్లలో — N CINEMAS 9000181796



వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?

ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం


ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?

ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబందు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?

ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% » 54%
4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% » 64%
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile + 25% Laptop – 15%
+5%
[5–(–15)] = 20% [25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35} =$ ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in


ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20 కరీంనగర్
గురువారం ○ 3-8-2017

ఎన్‌సీసీ యూనిట్ గ్రూప్ కమాండర్ పరిశీలన

కరీంనగర్ స్పోర్ట్స్: తొమ్మిదవ తెలంగాణ బెటాలియన్‌లోను, స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఎన్‌సీసీ యూనిట్‌ను బుధవారం నిజామాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ డికె గుప్త పరిశీలించారు. బెటాలియన్ స్థాయిలో జరిగే శిక్షణ కార్యక్రమాలను శిబిరాల వివరాలను, పరేడ్ పత్రాలను, అకాడమిక్ క్యాలెండర్, సామాజిక కార్యక్రమాల వివరాలను, కోత్ నిర్వహణ వివరాలతో సంతృప్తి చెందినట్లు తొమ్మిది టీ బెటాలియన్ కల్నల్ దేశ్ పాండే, లెఫ్టినెంట్ ఆర్ సంజీవ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన మూడు సీనియర్ డివిజన్, ఎనిమిదిమంది సీనియర్ వింగ్, ఆరుగురు జూనియర్ డివిజన్, 12 మంది జూనియర్ వింగ్ ఎన్‌సీసీ కెడెట్లకు సంక్షేమ నిధి నుంచి ఒక్కొక్కరికి ఆరు వేల రూపాయల స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రూప్ కమాండర్ మాట్లాడుతూ ఎన్‌సీసీ నుంచి లభించు ప్రోత్సాహక పారితోషికాలను కెడెట్లు సద్వినియోగ పరుచుకుని ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవిత లక్ష్యాలను చేరాలని కోరారు.

కార్యక్రమంలో సుబేదార్ మేజర్ పరుశోత్తం, లెఫ్టినెంట్ ఆర్ సంజీవ్, కిరణ్‌జ్యోతి, శ్రీనివాస్, సాల్‌మాన్‌రెడ్డి, కమలా మనోహర్, రాజేష్, శ్రావణ్, బెటాలియన్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


గ్రూప్ కమాండర్ కల్నల్ డీకే గుప్తకు గార్డ్ ఆఫ్ హానర్ ఇస్తున్న ఎన్‌సీసీ కెడెట్లు


ఎన్‌సీసీ కెడెట్లతో అధికారి కరచలనం


ఎన్‌సీసీ ఫైల్స్‌ను తనిఖీ చేస్తున్నగ్రూప్ కమాండర్

ఆర్టీసీలో సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులు

- పల్లె వెలుగుకు తక్కువ... ఎక్స్‌ప్రెస్ కంటే ఎక్కువ స్టేజీలు
- దూర ప్రాంతాలకు కొత్త ప్రయోగం



సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులు

టవర్‌సర్కిల్: ఆర్టీసీలో అధికారులు కొత్తగా మరో ప్రయోగం చేస్తున్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు మధ్యగా సెమీఎక్స్‌ప్రెస్ బస్సులను నూతనంగా ప్రవేశపెట్టారు. ఉమ్మడి రీజియన్ కరీంనగర్‌లో 6 సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశపెట్టారు. కరీంనగర్ టూ డిపోలో 2, హుజూరాబాద్‌లో 2, గోదావరిఖనిలో 2 సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపుతున్నారు. కరీంనగర్ టూ డిపో సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులు కరీంనగర్ టూ మంచిర్యాల వయా లక్షెట్టిపేట మీదుగా నడుపుతున్నారు. హుజురాబాద్ బస్సులు జమ్మికుంటకు, గోదావరిఖని సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులు మంథని వయా భూపాలపల్లి మీదుగా నడుపుతున్నారు. ఈ సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులు అటు పల్లెవెలుగు లాగా మొత్తం గ్రామాల్లో కాకుండా ఇటూ ఎక్స్‌ప్రెస్ కంటే కొన్ని ఎక్కువస్టేజీల్లో ఆగుతుంది. టిక్కెట్ ధర కూడా పల్లెవెలుగు కంటే ఎక్కువ, ఎక్స్‌ప్రెస్ బస్సు కంటే తక్కువ ఉంటుంది. కొన్ని రూట్లలో వీటిని ప్రయాణీకుల కోరిక మేరకు నడుపుతున్నామని అధికారులు తెలిపారు. ఆయా రూట్ల వెళ్లే బస్సుల్లో మంచి ఆదాయం వస్తే వాటిని అలాగే నడుపుతామని అధికారులు తెలిపారు. పల్లెవెలుగు చాలా స్టేజీల్లో ఆగడంతో సమయం చాలా ఎక్కువ అవుతుందని దీంతో తాము ఉద్యోగాలకు సరైన సమయానికి వెళ్లటం లేదనే ప్రయాణీకుల కోరిక మేరకువీటిని ప్రవేశపెట్టామని డీఎంలు తెలిపారు.సెమీ ఎక్స్‌ప్రెస్‌లు బాగా నడిస్తే ఇంకా మరిన్నీ బస్సులను ప్రవేశపెట్టే ఆవకాశం ఉందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ బస్సులు ప్రస్తుతం మంచి ఆదరణ లభిస్తోంది. దీంతో ఈ సెమీ ఎక్స్‌ప్రెస్ బస్సులు రోజు మంచి లాభాలతో నడుస్తున్నాయి. వీటిని ఇలాగే కొనసాగిస్తూ మరిన్ని బస్సులను ప్రవేశపెట్టె ఆలోచనలో ఆర్టీసీ అధికారులు ఉన్నట్లు సమాచారం.

కరీంనగర్‌లో
టాస్క్‌ఫోర్స్ దాడులు


ఆయిల్ డబ్బాలను పరిశీలిస్తున్న వన్‌టౌన్ సీఐ తుల శ్రీనివాసరావు

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లో బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఉదయం కరీంనగర్ సిక్కువాడీలోని మణికంఠ ట్రేడర్స్ దుకాణంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు,ఇన్స్‌పెక్టర్లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.షాపుల్లో కల్తీ ఆయిల్ విక్రయాలు జరుగుతున్నాయనే అనుమానంతో శాంపిల్‌లను సేకరించి హైదరాబాద్‌లోని ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌కు పంపించారు. అలాగే మణికంఠ ట్రేడర్స్‌కుచెందిన గౌతమినగర్‌లో గోదాంలో కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీ చేసి శాంపిల్‌ను సేకరించారు. అనంతరం కరీంనగర్ బస్టాండ్ కాంప్లెక్స్‌లో మొదటి అంతస్తులో ఉన్న మైహోం గ్రాండ్ రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించగా కుల్లిపోయిన మాంసంతో బిర్యాని తయారు చేస్తున్నట్లు వెల్లడైంది. మూడు నుంచి నాలుగు రోజుల కిందటి ఆహార పదార్థాలను రెస్టారెంట్ లోవిక్రయిస్తున్నట్ల టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో వెల్లడైంది. వారం రోజుల కిందటి ఆహార పదార్థాలకు దుర్వాసన రాకుండా కాస్మొటిక్ పదార్థాలు,రోజ్‌వాటర్ వంటివి ఉపయోగిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

● కల్తీ పదార్థాలను దహనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు..

కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కల్తీ, నకిలీ, అక్రమ దందాలపై విరుచుకపడడంతో వ్యాపారులు బెంబెలెత్తుతున్నారు. ఈ క్రమంలోనే కొన్ని గడువు ముగిసిన, కల్తీ ఆహార పదార్థాలు ఇతర వస్తువులను కరీంనగర్ శివారులోని పెద్దపల్లి బైపాస్ రోడ్‌లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. కాగా వ్యాపారుల్లో కల్తీపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు అనుసరిస్తున్న విధానం పట్ల ఒక రకమైన భయం ఏర్పడింది. కల్తీ, నకిలీ, అక్రమ దందాలు చేసే వ్యాపారులు ఇప్పటికైనా తమ పద్దతిని మార్చుకొని ప్రజలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన ఆహార పదార్థాలను, నిత్యావసర వస్తువులను అందించాలని టాస్క్‌ఫోర్స్ పోలీసులు కోరారు.


గౌతమినగర్‌లో గోదాం వ్యూ





తనిఖీల్లో బయట పడ్డ ఆహార పదార్థాలు.. మైహోం గ్రాండ్ రెస్టారెంట్ ఇదే

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

సుభాష్‌నగర్:జిల్లాలో ఖాళీగా ఉన్న దివ్యాంగులబ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు మొగిలి లక్ష్మయ్య కోరారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాలో దివ్యాంగుల పోస్టులను భర్తీ చేస్తున్నారని కరీంనగర్ జిల్లాలో మాత్రం భర్తీచేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని,వారిలో ఆరులక్షల మంది డిగ్రీ పూర్తి చేసినవారు ఉన్నారని తెలిపారు. అందులో 4 లక్షల మంది శారీరక వైకల్యం కలవారని పేర్కొన్నారు. రోస్టర్‌లో 56గా ఉండడం వల్ల ఉద్యోగాలు పొందలేకపోతున్నారని రోస్టర్ పదిలోపు కేటాయించాలని కోరారు. విద్యావంతులైన దివ్యాంగులకు రూ. ఎనిమిది వేలు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరంలో బోగస్ వికలాంగులను ఏరివేయాలని కోరారు. కలెక్టరేట్‌లోని మూడవ అంతస్తులో గల డీఆర్‌డీఎ కార్యాలయాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి వికలాంగుల సమస్యలు, సంక్షేమ పథకాలపై కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ కీర్తి కుమార్, లంకదాసరి శ్రీనివాస్, కాసారపు పర్శరాములు, జక్కుల రాజన్న, జి విష్ణు, కొట్టె తిరుపతి, జి కుమారస్వామి, ఎ చంద్రశేఖర్, మురళి, వెంకటేశ్, అరుణ, రజిత, సంగీత, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడికి జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: భర్త, కూతురు చనిపోవడంతో మానసికస్థితి కోల్పోయిన మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన నేరంలో నిందితుడైన కాడ సుధాకర్ (45)కు రెండేళ్ళ జైలుశిక్ష, రెండు వందల రూపాయ ల జరిమాన విధిస్తూ జిల్లా ప్రత్యేక మహిళా కోర్డు న్యాయమూర్తి (ఇన్ చార్జి)ఎం కృష్ణమూర్తి బుధవారం తీర్పు నిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన కుక్కల పోచయ్యకు ముగ్గురు సంతానం, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు కాగా, పెద్ద కొడుకు పెళ్లి తదుపరిభార్యతో కలిసి షానగర్‌లో నివసిస్తున్నాడు. కూతురు జయ(30) పెళ్ళి చేయగా కొన్నాళ్ళకు కూతురు పుట్టింది. మరి కొన్నాళ్లకు కూతురు, భర్త ఇద్దరు చనిపోయారు. దాంతో మానసికస్థితి బాగా లేక తల్లిదండ్రుల వద్ద ఉంటున్నది. పోచయ్య అతని భార్య బంధువుల ఇంటికి వెళ్లగా కొడుకు కూలీ పనికి వెళ్లాడు. ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న జయను గమనించిన అదే గ్రామానికి చెందిన కాడ సుధాకర్ మధ్యాహ్నాం ఆమెను ఇంట్లోకి తీసుకొని వెళ్లి అత్యాచార యత్నానికి ఒడిగట్టగా ఇంటి పక్క మహిళ గమనించడంతో పారిపోయాడు. ఈ సంఘటనపై పోచయ్య ఇచ్చిన ఫిర్యాదుపై చొప్పదండి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సీఎంఎస్ లక్ష్మణ్ ప్రవేశ పెట్టగా పీపీ మధుకర్ విచారించారు.